
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




గురువారం డిసెంబర్ 4 2025 | సంపుటి :03 | సంచిక :154 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## ఆ 32వేల మంది ప్రైమరీ టీచర్ల నియామకాలు చెల్లుతాయ్..!



పశ్చిమ బెంగాల్ లో ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో కలకత్తా హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసుతో ముడిపడి ఉన్న 32వేల ప్రైమరీ టీచర్ల నియామకాలు రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసింది. తొమ్మిదేళ్లుగా సర్వీసులో ఉన్న వారిని ఇప్పుడు తొలగిస్తే.. వారి కుటుంబాలపై ప్రతికూల ప్రభావం పడొచ్చని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సింగిల్ బెంచ్ రద్దు చేసిన.. ఆ 32వేలమంది ప్రైమరీ టీచర్ల నియామకాలు చెల్లుతాయని పేర్కొంది.

32వేల ప్రైమరీ టీచర్ల నియామకాల విషయంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను స్వాగతిస్తున్నట్లు బెంగాల్ విద్యా మంత్రి బ్రత్య బసు పేర్కొన్నారు. 32వేల మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఉద్యోగాలు పూర్తిగా సురక్షితంగా ఉన్నాయని పేర్కొంటూ.. పేజి 2లో

# బెంగాల్‌లో ఎస్ఐఆర్..
## మోదీ కీలక వ్యాఖ్యలు

- పశ్చిమబెంగాల్‌లో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూడాలని ప్రధాని మోదీ బెంగాల్ బీజేపీ ఎంపీలకు సూచించారు.
- అర్హులైన ఓటర్లను చేర్చడం, అనర్హులను తొలగించడమే SIR ముఖ్య ఉద్దేశమని క్షేత్రస్థాయికి తెలియజేయాలని ఆదేశించారు.
- 2026 అసెంబ్లీ ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలని, అలాగే విపక్షాల (టీఎంసీ, మమతా బెనర్జీ) ట్రాప్‌లో చిక్కవద్దని ఎంపీలకు హితబోధ చేశారు.
- 2011లో 3గా ఉన్న బీజేపీ ఎమ్మెల్యేల సంఖ్య 2021కి 65కు పెరిగిందని గుర్తు చేశారు.



ఇంటర్నెట్‌డెస్క్: పశ్చిమబెంగాల్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాని నిర్వహణపై బెంగాల్‌కు చెందిన భాజపా ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారు. పేజి 2లో

## ఆ గర్భిణిని వెనక్కి తీసుకొస్తాం: సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం



ఇటీవల భారత్ నుంచి బంగ్లాదేశ్‌కు బహిష్కరించిన సునాలీ ఖాతున్ అనే మహిళ ను తిరిగి దేశానికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. గర్భిణిగా ఉన్న ఓ మహిళ విషయంలో మానవత్వాన్ని చూపాలని సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలతో ఈ చర్యలు తీసుకుంది. అసలేమయ్యిందంటే? బంగ్లాదేశ్‌కు చెందిన వారిని తిరిగి స్వదేశానికి పంపించే క్రమంలో.. భారత పౌరసత్వానికి సంబంధించి సరైన పత్రాలు లేవనే కారణంతో ఈ ఏడాది ప్రారంభంలో దిల్లీకి చెందిన సునాలీ ఖాతున్ అనే గర్భిణిని, ఆమె ఎనిమిదేళ్ల కుమారుడు సబీర్ సహా ఆరుగురిని అధికారులు దేశం నుంచి వెళ్లిపోవాలని ఆదేశించారు. ఆమె భారత పౌరురాలేనని.. గతంలో జరిగిన ఓ అగ్ని ప్రమాదంలో వారి జనన ధ్రువీకరణ పత్రాలు కాలిపోయాయని భారతీయ పౌరుడైన ఆమె తండ్రి కలకత్తా హైకోర్టును ఆశ్రయించారు. పేజి 2లో

## రాజధానిలో 30 శాతం పచ్చదనం, నీలం




- 'బ్లూ అండ్ గ్రీన్' అమరావతి నిర్మాణం
- జనవరి నెలాఖరు నుంచి బ్యూటిఫికేషన్ పనులు
- ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, స్మార్ట్ ఇండస్ట్రీస్ కోసం భూమి సేకరిస్తాం
- రైతుల సమస్యల పరిష్కారానికి సీఆర్డీఏలో ప్రత్యేక సెల్

## 'స్థానిక' ఎన్నికల తర్వాతే భూధార్ కార్డుల పంపిణీ : మంత్రి పొంగులేటి




# తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం

**రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఇన్విటేషన్**
**భట్టితో కలసి ఆహ్వానించిన సిఎం రేవంత్**
**దేవుళ్లపై వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం**





దేశ రాజధాని దిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్–బెంగళూరు–చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో ..తెలంగాణలో పదేళ్లు తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిందూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని డీసీసీ అధ్యక్షులకు చెప్పానని సిఎం వివరించారు. పార్టీ నేతగా ఎలా పనిచేయాలనేది వివరించే క్రమంలో చెప్పానన్నారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడంతో భాజపా దీన్ని వివాదం చేస్తోందని మండిపడ్డారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన వ్యాఖ్యలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. ఉత్తర భారతంలోనూ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషమని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. హిందూ దేవుళ్లు, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పినట్లు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను చెప్పినట్లు తెలిపారు.

వివరాలు 2 లో..

# గ్రామస్థాయిలో ఐదుగురితో జనసేన కమిటీలు: పవన్

అమరావతి: పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు అభివృద్ధి కార్యక్రమాల్లో జనసేన నేతలు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. తమ ప్రాంత అభివృద్ధి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించేలా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకెళ్దామని పవన్ దిశానిర్దేశం చేశారు. జనసేన కమిటీల నిర్మాణంలో భాగంగా గ్రామస్థాయిలో ఐదుగురితో కమిటీని నియమించాలని.. గ్రామాభివృద్ధిలో వారు భాగమయ్యేలా చేద్దామన్నారు. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలకు ఐదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేటెడ్ పదవులపైనా పవన్ సమీక్షించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు జనసేన పొందిన పదవుల వివరాలను పవన్ పరిశీలించారు. మిగిలిన పదవుల భర్తీపై ఆయన పలు సూచనలు చేశారు. కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకెళ్లడంతో పాటు పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలు అందించే దిశగా ప్రయాణిస్తున్నామని చెప్పారు. పేజి 2లో



## క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే తెలంగాణ హిల్ట్ పాలసీ: కిషన్‌రెడ్డి



దిల్లీ: క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీని తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవాడలో పనిచేస్తున్న వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. పేజి 2లో

## కేటీఆర్‌ది రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి కాదు: జగ్గారెడ్డి



## తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం


మొదటి పేజీ తరువాయి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని? పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని అని పోలుస్తూ తాను వ్యాఖ్యానించానని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంపిసిసి సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో సీఎం మాట్లాడిన మాటలను కొంతమంది సోషల్ మీడియాలో వక్రీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోడీని కోరాను.. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికి నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని తెలిపాం.. అలాగే, రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాని మోడీకి పలు వినతులు చేశాం.. ఆర్‌ఆర్‌ఆర్ సౌత్ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని ప్రధాన మంత్రిని కోరామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఇక, డిసెంబర్ 8, 9న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని

మోడీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, మనోహర్ లాల్ ఖట్టర్, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానించారు. అలాగే, భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించిన ఆహ్వాన పత్రికను వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు.

## ఫ్యాన్సీ నంబర్‌కు రూ.కోటికిపైగా వేలం పాడాడు.. తీరా..!




హరియాణాలో ఇటీవల ఓ ఫ్యాన్సీ వాహన నంబర్ కోసం ఆన్‌లైన్‌లో వేలం నిర్వహిస్తే.. ఏకంగా రూ.1.17 కోట్లు పలికింది. దీంతో ఇది దేశంలోనే అత్యంత ఖరీదైన నంబర్‌గా వార్తల్లోకెక్కింది. అయితే.. ఆ నంబర్ దక్కించుకున్న వ్యక్తి మాత్రం గడువులోపు ఆ మొత్తాన్ని చెల్లించడంలో విఫలమయ్యాడు. దీంతో.. అసలు ఆ వ్యక్తి ఆదాయమెంత? అంత డబ్బు కట్టే స్తోమత ఉందా? అనే వివరాలు ఆరా తీయాలంటూ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి అనిత్ విజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

వాహనాలకు ఫ్యాన్సీ నంబర్ల కోసం హరియాణా రవాణాశాఖ వారానికోసారి ఆన్‌లైన్ వేలం నిర్వహిస్తుంది. ఇటీవల '%ఎ=88దీ%8888' రిజిస్ట్రేషన్ నంబర్ కోసం అత్యధికంగా 45 మంది వాహనదారులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రారంభ ధరను రూ.50 వేలుగా నిర్ణయించారు. చివరకు హిసార్‌కు చెందిన ఓ వ్యక్తి రూ. 1.17 కోట్లకు దక్కించుకున్నాడు. ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు రూ.వెయ్యి, సెక్యూరిటీ డిపాజిట్‌గా రూ.10 వేలు చెల్లించాడు. రూ.1.17 కోట్లు కట్టేందుకు సోమవారం వరకు గడువు ఉండగా.. ముందుకు రాలేదు. దీంతో మంత్రి అనిల్ విజ్ ఈ వ్యవహారంపై దృష్టి సారించారు.

"ఆ వ్యక్తి వాస్తవ ఆదాయం, ఆస్తులను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించాను. రూ.1.17 కోట్లు వేలం పాడేందుకు ఆ వ్యక్తికి నిజంగా అంత ఆర్థిక స్తోమత ఉందా? అనేది నిర్ధరించాల్సి ఉంది. వేలం ప్రక్రియను కొంతమంది బాధ్యతగా కాకుండా.. తేలికగా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో ఈ తరహా వ్యవహారాలను నివారించేందుకు సమగ్ర దర్యాప్తు కోసం ఆదాయపు పన్ను శాఖకు రాతపూర్వక విజ్ఞప్తి పంపుతాం" అని మంత్రి తెలిపారు. ఆ నంబర్‌ను మరోసారి వేలం వేయనున్నట్లు సమాచారం.

## క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే తెలంగాణ హిల్ట్ పాలసీ: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూరుస్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు ఒక విధానం.. రైతులకు ఒక విధానమా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు.

## కేటీఆర్‌ది రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి కాదు: జగ్గారెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు లేదని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబం రాజకీయం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని ప్రశ్నించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. "విలువలు లేని రాజకీయాలు మంచిది కాదు. కేటీఆర్‌కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి ఇంకోసారి మాట్లాడొద్దు. కాంగ్రెస్ జాతీయ పార్టీ.. భారత రాష్ట్ర సమితి ప్రాంతీయ పార్టీ. కేటీఆర్.. ఇక్కడ రాజకీయం చేయి.. సీఎం, పీసీసీ చీఫ్, మేమంతా సిద్ధం. రాహుల్ గాంధీని విమర్శిస్తే విడిచిపెట్టను"అని జగ్గారెడ్డి అన్నారు.

## 'స్థానిక' ఎన్నికల తర్వాతే భూధార్ కార్డుల పంపిణీ : మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: భూ భారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని సమగ్రంగా తయారు చేశామన్నారు. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపరమైనవి పరిష్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలోని ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామని తెలిపారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వాటిని పంపిణీ చేస్తామని చెప్పారు.

# వ్యవసాయం లాభసాటిగా మారేందుకు కూటమి పంచసూత్రాలు

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పంచసూత్ర ప్రణాళికతో ముందుకెళుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ పంచసూత్రాలపై అవగాహన కల్పించేందుకే 'రైతన్నా...మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు.

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో జరిగిన రైతన్నా...మీ కోసం కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించి, వ్యవసాయ యాక్షన్ ప్లాన్‌పై చర్చించారు. అంతకుముందు అక్కడి రైతులు సాగు చేస్తున్న అంతర పంటలను పరిశీలించి, మేలు సాగు విధానాలు పాటిస్తున్న రైతులకు సీఎం సన్మానం చేశారు.అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'వ్యవసాయమే మన బలం. రాష్ట్రంలో 62 శాతం మంది వ్యవసాయ, అనుబంధ రంగాలపైన ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే సాగును లాభసాటి చేసేందుకు మొదటి రోజు నుంచి ప్రయత్నిస్తున్నామని' తెలిపారు.

**వ్యవసాయ, అనుబంధ రంగాలపై దృష్టి**



మన రాష్ట్ర జీఎస్‌డీపీలో వ్యవసాయం, అనుబంధ రంగాల వాటా 34 శాతం ఉందని, రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపైనా దృష్టి పెట్టాలని సీఎం కోరారు. భూగర్భ జలాలు పెంచుకోగలిగితే కరువు ఉండదని, రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారలో కలుపుతామని, పెన్నాకూ తీసుకెళతామని తెలిపారు. ఈ ఏడాది కృష్ణా, గోదావరి నుంచి వృథాగా సముద్రంలోకి పోతున్న నీటిని అనుసంధానం చేసి, ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని తెలిపారు. భూమినే జలాశయంగా చేసి భూగర్భ జలాలు పెంచుకోగలిగితే కరువు ఉండదన్నారు. రాష్ట్రమంతటా డిసెంబర్ 1 నాటికి 6.8 మీటర్ల భూగర్భ జలాలు రాగా, తూర్పుగోదావరి జిల్లాలో 18 మీటర్లు ఉన్నాయని, దీనికి ఇక్కడున్న భూమే కారణమన్నారు.

**డిమాండ్ ఉన్న పంటలతో లాభం**

రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని, వినూత్న పద్ధతుల్లో విభిన్న పంటలు పండించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏ పంటలకు డిమాండ్ ఉంది, ఎక్కడ మార్కెట్ ఉంది, సాగులో కొత్త పద్ధతులు ఏంటి అనే వాటిపై రైతులకు అవగాహన రావాలన్నారు. వ్యవసాయ రంగాన్ని రీ-ఓరియేంటేషన్ చేస్తామని, యూనివర్సిటీల్లో చేస్తున్న పరిశోధనలు రైతులకు ఉపయోగకరంగా ఉండాలని తెలిపారు. అంతర పంటలు వేసిన రైతులకు లాభాలు వస్తున్నాయని, చిత్తూరు జిల్లాలో కొందరు రైతులు మామిడి పండ్లకు కవర్ పెట్టి జాగ్రత్తలు తీసుకోవడంతో మంచి లాభాలు పొందారని సీఎం ఉదాహరణగా తెలిపారు.

**ప్రకృతి సేద్యంతో ఆరోగ్యం**

టెక్నాలజీ వినియోగంతో వ్యవసాయం లాభసాటిగా మారుతుందని, ఒక పంట వరి వేసినప్పటికీ మరో పంటగా హార్టికల్చర్‌కు వెళితే ఆదాయం పెరుగుతుందని సీఎం చెప్పారు. ప్రకృతి సేద్యంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, రైస్ తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, కాబట్టి వరితో పాటు ఇతర పంటలపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేస్తున్నామని, సీమలో 18 రకాల పంటలు, పండ్లు పండుతున్నాయని తెలిపారు.

**గత పాలనలో విధ్వంసం**

గడిచిన ఐదేళ్లలో పాలన ఎలా ఉందో



చూశామని, జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను సర్వనాశనం చేశారని, ఖజానా ఖాళీ చేశారని, కనీసం అప్పు దొరకని పరిస్థితి తీసుకొచ్చారని ముఖ్యమంత్రి ఆరోపించారు. అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పలికారని, కూటమిపై నమ్మకంతో అద్భుత విజయం అందించారని తెలిపారు. అన్నింటినీ సరిచేసుకుంటూ వస్తున్నామని, సూపర్ సిక్స్‌తో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని చెప్పారు.

**ప్రజా సంక్షేమం, అభివృద్ధి**

కరెంటు చార్జీలు పెంచబోమనే మాటకు కట్టుబడి ఉన్నామని సీఎం పునరుద్ఘాటించారు. తల్లికి వందనం కింద

## ఆ 32వేల మంది ప్రైమరీ టీచర్ల నియామకాలు చెల్లుతాయ్..!

మొదటి పేజీ తరువాయి

టీచర్లకు, ప్రాథమిక విద్యా మండలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఏమిటీ కేసు?

2014 ఉపాధ్యాయ అర్హత పరీక్ష తర్వాత నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని పేర్కొంటూ జస్టిస్ గంగోపాధ్యాయ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ 2023లో 32వేల మంది ఉపాధ్యాయుల నియామకాలను రద్దు చేసింది. ఆ స్థానాలకు మూడు నెలల్లోపు కొత్త నియామక ప్రక్రియను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అనంతరం కేసును విచారించిన జస్టిస్ సుబ్రతా, జస్టిస్ సుప్రతిమ్ భట్టాచార్యలతో కూడిన డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఉత్తర్వుపై స్టే విధించింది. కొత్త నియామక ప్రక్రియను పూర్తి చేయడానికి రాష్ట్రానికి ఆరు నెలల అనుమతి ఇచ్చింది.

ఈ స్టేకు వ్యతిరేకంగా రాష్ట్రం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో కేసు తుది విచారణ కోసం హైకోర్టుకు తిరిగి పంపింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఆ టీచర్ల నియామకాలు చెల్లుతాయని తీర్పునిచ్చింది. వచ్చే ఏడాది జరగనున్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వెలువడిన ఈ తీర్పు.. విద్యా రంగంలో అవినీతి కుంభకోణాలపై విమర్శలను ఎదుర్కొన్న అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు కొంతమేరకు ఉపశమనం కలిగించింది.

## ఆ గర్భిణిని వెనక్కి తీసుకొస్తాం: సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం

మొదటి పేజీ తరువాయి

దీనిపై దర్యాప్తు చేసిన హైకోర్టు బంగ్లాదేశ్‌కు పంపించివేసిన ఆరుగురిని తిరిగి తీసుకురావాలని, వారి భారత పౌరసత్వాన్ని నిరూపించుకోవడానికి పూర్తి అవకాశం ఇవ్వాలని సెప్టెంబర్ 26న కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.


**అది డెత్ వారెంటే: సోనియాగాంధీ తీవ్ర వ్యాఖ్యలు**

వాటిని సవాలు చేస్తూ.. కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఇటువంటి కేసుల్లో సాంకేతిక అంశాలు కాకుండా మానవత్వంతో చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. సునాలీ తండ్రి భారతీయుడు అయినప్పుడు సునాలీ, ఆమె కుమారుడు కూడా భారతీయులే అవుతారని ధర్మాసనం పేర్కొంది. ఆమె బహిష్కరణ విషయంపై క్షుణ్ణంగా విచారణ జరపాలని అధికారులను ఆదేశించింది. సునాలీ ఖాతున్‌కు అత్యవసర వైద్యసహాయం అవసరం ఉన్నందున మొదట ఆమెను, ఆమె కుమారుడిని భారత్‌కు తీసుకురావాలని ఇటీవల కేంద్రాన్ని ఆదేశించింది. దీంతో సునాలీ ఖాతున్‌ను దేశానికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. కేంద్రం ఇచ్చిన హామీని నమోదు చేస్తూ.. ప్రసవానికి సంబంధించిన అన్ని వైద్య సదుపాయాలను ఉచితంగా అందించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆమెతో పాటు బహిష్కరించిన మరో నలుగురు వ్యక్తులను కూడా విచారించాలని.. వారి భారత పౌరసత్వాన్ని నిరూపించుకోవడానికి అవకాశం ఇవ్వాలని సూచించింది.

## గ్రామస్థాయిలో ఐదుగురితో జనసేన కమిటీలు: పవన్

మొదటి పేజీ తరువాయి

పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలని పవన్ స్పష్టం చేశారు. ఈ విభాగంలో 11 మంది వరకూ సభ్యులను నియమించాలని



నిర్ణయించారు. ఇకపై ప్రతి కమిటీలో మహిళలకు స్థానం కల్పించాలన్నారు. అయిదుగురు సభ్యులు ఉండే కమిటీలో తప్పనిసరిగా ఒకరు, గరిష్ఠంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలని చెప్పారు. 11మంది సభ్యులు ఉండే కమిటీలో ముగ్గురు వీర మహిళలకు స్థానం కల్పించాలని పవన్ నిర్దేశించారు.

## బెంగాల్‌లో ఎస్ఐఆర్..

మొదటి పేజీ తరువాయి

ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

అలాగే 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ (%ూవీ వీశీఎఱ%) సూచించారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండా.. విపక్షాల ట్రాప్‌లో చిక్కవద్దని బెంగాల్ భాజపా ఎంపీలకు హితబోధ చేశారు. అంతేగాకుండా ఆ రాష్ట్రంలో భాజపా ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని గుర్తుచేశారు. 2021లో ఆ సంఖ్య 65కు చేరింది. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలతో పేర్కొన్నారు. కాగా.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్‌ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందన వచ్చింది.

'సర్' నిర్వహణకు ఈసీ కారణాలు సాకులే

ఇదిలాఉంటే.. ఎస్‌ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ 'భాజపా కమిషన్'గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఎన్ని కేంద్ర సంస్థలను రాష్ట్రంలోకి తీసుకువచ్చినా.. ఎంత ఖర్చుపెట్టినా తనను రాజకీయపరంగా ఓడించలేరని గతంలో విరుచుకుపడ్డారు. "మీరు నన్ను లక్ష్యంగా చేసుకుని బెంగాల్‌లో రాజకీయంగా దెబ్బకొట్టాలని చూస్తే... దేశవ్యాప్తంగా మీ పార్టీ పునాదులను కదిలిస్తా. గాయపడిన పులి మరింత ప్రమాదకరమైనది" అని భాజపాపై ధ్వజమెత్తారు. బెంగాల్‌లో ఎస్‌ఐఆర్ అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితా బయటకు వచ్చిన తర్వాత.. ఈసీ, భాజపా సృష్టించిన గందరగోళాన్ని ప్రజలు గుర్తిస్తారని తెలిపారు. ఈ ఎస్‌ఐఆర్‌ను ఈ ప్రక్రియను రెండు, మూడేళ్లపాటు నిర్వహిస్తే సహకరిస్తామని చెప్పారు.

## రాజధానిలో 30 శాతం పచ్చదనం, నీలం

మొదటి పేజీ తరువాయి

అమ్యూజ్‌మెంట్ పార్కులు, ఎకో రిసార్ట్స్, మ్యూజికల్ ఫౌంటెయిన్స్, స్నో వరల్డ్.. ఇలా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా రాజధాని అమరావతిలో ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. అమరావతి మాస్టర్ ప్లాన్ ప్రకారం రాజధానిలో 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ (పచ్చదనం, నీలం) ఉండేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.

రాజధానిలో జరుగుతున్న నిర్మాణాలు, రోడ్ల పనులతో పాటే పచ్చదనం అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. 217 చదరపు కిలోమీటర్ల మాస్టర్ ప్లాన్‌లో బ్లూ అండ్ గ్రీన్ కు 30 శాతం కేటాయించామన్నారు. ట్రంక్ రోడ్లు, ఎల్పీఎస్ జోన్లలో రోడ్లకు ఇరువైపులా, డివైడర్ మధ్య, రిజర్వాయర్ల చుట్టూ పచ్చదనం పెంపొందించేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఇందులో 34 ట్రంక్ రోడ్లకు ఇరువైపులా 640 కిలోమీటర్ల మేర, అలాగే సెంట్రల్ డివైడర్ ల మీద 450 కిలోమీటర్ల మేర బ్యూటిఫికేషన్ పనులు చేపడతామన్నారు.

పార్కులు, అమ్యూజ్‌మెంట్ ఏర్పాట్లు

శాకమూరులో 190 ఎకరాల్లో, మల్కాపురం వద్ద 21 ఎకరాల్లో పబ్లిక్ రిక్రియేషన్ పార్కులు, కురగల్లు వద్ద 200 ఎకరాల్లో బయో డైవర్సిటీ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రిజర్వాయర్లలో బోటింగ్ డెక్, మ్యూజికల్ ఫౌంటెయిన్, అడ్వెంచర్ పార్కులో స్నో వరల్డ్ వంటివి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పనులన్నీ జనవరి నెలాఖరు నుంచి ప్రారంభిస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

రైతుల ప్లాట్ల రిజిస్ట్రేషన్లు, భూసేకరణ

రాజధానికి భూమిలిచ్చి ప్లాట్లు పొందిన రైతులను వెంటనే రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని ఫోన్ ల ద్వారా సమాచారం ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. మొత్తం 29,233 మంది రైతులకు 69,421 ప్లాట్లు కేటాయించగా ఇంకా కొద్ది మందికి రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు. రాజధాని గ్రామాల్లో మౌళిక వసతుల కల్పన కోసం 900 కోట్లతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. రాజధానిలో రెండో దశ ల్యాండ్ పూలింగ్‌లో 16666 ఎకరాల మేర సమీకరణకు జీవో జారీ అయిందని, అయితే ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, స్మార్ట్ ఇండస్ట్రీస్ కోసం మరికొంత భూమి అవసరం అవుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ల్యాండ్ పూలింగ్ పై రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కరించేలా సీఆర్డీఏ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

# నిరంకుశ పాలనపై విసుగెత్తిన ప్రజలు: మాజీ ఎమ్మెల్యే "సత్తి"





**తెలుగు-వెలుగు, తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి వంద పడకలు మంజూరు చేశారని ఎమ్మెల్యేగా రూ.12.5 కోట్లు మంజూరు చేయించి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే, అనపర్తి నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.బుధవారం మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ మేము చేసిన శంకుస్థాపనకు మళ్ళీ ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడం ప్రజలను మోసం చేయడం కాదా అంటూ ప్రశ్నించారు.ప్రజలు మీ నిరంకుశ పాలన పైన తీవ్ర అసంతృప్తి తో ఉన్నారని మీ మీద భయం తో ఎన్నో నోళ్ళు మూసుకుపోయాయని మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.ఇంకా పలు విషయాలు మాజీ ఎమ్మెల్యే సత్తి ప్రస్తావించి ఎమ్మెల్యే పై తీవ్ర విమర్శలు చేశారు.

# ఎమ్మెల్యే నల్లమిల్లి,మనోజ్ ను ఆప్యాయంగా పలకరించిన సిఎం



**తెలుగు -వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి(అనపర్తి/గోపాలపురం):**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మనోజ్ రెడ్డి ని ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరించి కొద్ది సేపు ముచ్చటించారు.

## క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తులకు ఎస్సీ రిజర్వేషన్ ప్రయోజనాలను నిలిపివేయాలని అలహాబాద్ హైకోర్టు యుపి ప్రభుత్వాన్ని ఆదేశించింది.


MUNICIPAL COUNCIL VIKARABAD :: VIKARABAD DISTRICT
Email: vikarabadmunicipality@gmail.com
Show Cause Notice under Section 181 & 286 of Telangana Municipalities Act 2019
MCV/G1/C1/12/2025. Dt:20.11.2025
Stage of Construction:
Constructed new tin shed in park place.
To
BTS Colony Association,
BTS Colony, Sy.No. 106/p & 107/p,
Vikarabad, Vikarabad District




నివేదికల ప్రకారం, కోర్టు దీనిని 'రాజ్యాంగ మోసంబీ క్రైస్తవ మతంలో కుల వ్యవస్థ లేదు' అని పేర్కొందిబీ 4 నెలల్లోగా అటువంటి సర్టిఫికెట్లను విచారించి రద్దు చేయాలని అన్ని డిఎంలను ఆదేశించింది.

# కొండారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజవర్గం కొండారెడ్డిపల్లి గ్రామం సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. కొండారెడ్డి గ్రామం ప్రజలందరూ అన్ని పార్టీలు ఐక్యమై ఏకగ్రీవంగా వెంకటయ్య అలియాస్ మోహన్ ను ప్రతిపాదించి అభ్యర్థిగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా స్థానికులైన భర్తయ్య గుప్తాసెట్, వరికుప్పల ఈశ్వర్ తదితరులు వెంకటయ్యను అభినందించారు.

# చిన్నారి హత్య కేసును ఛేదించిన పోలీసులు

**తెలుగు వెలుగు ప్రతినిధి మంచిర్యాల జిల్లా డిసెంబర్ 3 :**
మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం నంబాల గ్రామంలో గత నెల 24వ తేదీన చిన్నారిపై హత్యాచారం చేసి బావిలో పడేసిన కేసును పోలీసులు ఛేధించారు. బాలికకు వరుసకు పెద్ద నాన్న అయ్యే వ్యక్తే ఈ దారుణానికి ఒడిగొట్టినట్లు తెలిసింది. ఈ మేరకు కేసు వివరాలను డీసీపీ భాస్కర్ మీడియాకు వెల్లడించారు.బావిలో బాలిక మృతదేహం లభ్యమవ్వడంతో కేసు కు సంబంధించిన వివరాల కోసం పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టామని డీసీపీ తెలిపారు. ఈ క్రమంలో చిన్నారికి పెద్ద నాన్న అయ్యే శనిగారపు బాపు (52), ఉప్పారపు సతీశ్ (40) కదలికలపై అనుమానం వచ్చి విచారించగా.. తామే నేరాన్ని చేసినట్లు ఒప్పుకున్నారని పేర్కొన్నారు. ఇంటి దగ్గర ఆడుకుంటున్న బాలికకు కుర్‌కురే ప్యాకెట్ కొనిస్తామని ఆశ చూపి, సమీపంలోని పత్తి చేనులోకి తీసుకెళ్లి అత్యాచారం చేశామని.. ఎవరికైనా చెబుతుందేమోనని ఆమె గొంతు నులిమి చంపేశామని చెప్పినట్లు చెప్పారు. అనంతరం బావిలో పడేసినట్లు ఒప్పుకున్నారని వెల్లడించారు. నిందితులిద్దరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

# మెగా ఓసి ప్రాజెక్ట్ కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం



**తెలుగు వెలుగు ప్రతినిధి మంచిర్యాల జిల్లా డిసెంబర్ 3**
మంచిర్యాల జిల్లా మందమర్రి డివిజన్ పరిధిలో గల రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కేపీ మెగా ఓసి ప్రాజెక్టు ఫేజ్ -2 యొక్క పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రోగ్రాంను బుధవారం సింగరేణి యాజమాన్యం పెద్ద ఎత్తున నిర్వహించింది.దాంతో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ హోరా హోరీగా సాగింది.ఆ క్రమంలో చూస్తే..పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి కాంట్రాక్ట్ ఓసి ఓబీ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు.ఆ ప్రోగ్రాంకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు,వివిధ సింగరేణి కార్మిక సంఘం నాయకులు పట్టణంలోని ప్రజలు ఆర్కే నాలుగు గడ్డ ప్రాంతానికి చెందిన సంబంధిత బాధిత కుటుంబాలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.కాగా ఉదయం ప్రారంభమైన ఆ ప్రజాభిప్రాయ సేకరణ సుమారు నాలుగు గంటల వరకు నిరంతరం హార్ట్ టాపిక్ గా కొనసాగింది.ఆ ప్రజాభిప్రాయ సేకరణలో దాదాపు 47 మంది వాళ్ల యొక్క అభిప్రాయాలు వ్యక్తం చేశారు.అలాగే 44 మంది బాధితులు వాళ్ళ యొక్క సమస్యలపై వినతి పత్రంలో అందించారు.ఆ ప్రజాభిప్రాయ సేకరణకు మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ పి.చంద్రయ్య కాలుష్య నియంత్రణ మండలి నిజామాబాద్ ఇంజనీర్ లక్ష్మణరావు ప్రసాద్ లు హాజరైనారు.దాంతో ప్రజాభిప్రాయ సేకరణలో అందరి అభిప్రాయాలను వాళ్లు తెలుసుకున్నారు.ప్రధానంగా చూస్తే..ఆర్కేపీ మేగాఓసి పేజ్-2పై సింగరేణి యాజమాన్యం చేపడుతున్న పనులపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు.ఆ ఓసి పేజ్-1ను 2012లో ప్రారంభించిన కూడా సింగరేణి యాజమాన్యం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని ముక్తకంఠంతో అందరు కూడా వాళ్ళ యొక్క అభిప్రాయలు వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం వెంటనే మేల్కొని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఆ ఓపెన్ కాస్ట్ లో బాంబు బ్లాస్టింగ్ వల్ల ఆర్కే నాలుగు గడ్డ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు ఆరోగ్యాలు చెడిపోయి వాళ్ల ఉంటున్న ఇల్లు కూడా కూలిపోయి దుమ్ము ధూళి ఎక్కువ ఆర్థికంగా అనారోగ్యపారంగా చాలా కష్టాలు ఎదుర్కొంటున్న కూడా సింగరేణి యాజమాన్యం ఒక్కరోజు కూడా పలకరించింది లేదని ఇచ్చిన హామీలు నెరవేర్చే లేదని తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేశారు.వెంటనే బాధిత 350 కుటుంబాలకు ఉద్యోగం కల్పించడంతోపాటు ఉండటానికి ఇల్లు కూడా ఇవ్వాలని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే రామకృష్ణాపూర్ లో అభివృద్ధి కోసం సింగరేణి సంబంధించిన సీఎంఆర్,డిఎంఎఫ్టి నిధులు కేటాయించాలని ఆ నిధులు బయటకు వెళ్లకుండా ఆ నిధులలో కనీసం 20 శాతం ఖర్చు చేసిన కూడా బాధితులకు సహాయం అందడంతో పాటు రామకృష్ణాపూర్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు.అదేవిధంగా మూతపడిన ఆర్కే ఒకటి ఏ గని వద్ద గల సమ్మక్క సారలమ్మ జాతరకు ఆ ఓపెన్ కాస్ట్ విస్తరణతో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. సింగరేణి యాజమాన్యం చేపడుతున్న ఓసీలకు వ్యతిరేకం కాదు కానీ యాజమాన్యం ఇచ్చిన హామీలు అన్నీ కూడా నెరవేర్చాలని బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని కోరారు. పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అందరికీ వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని.ఆ నేపథ్యంలోనే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి బాధిత కుటుంబాలకు ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించాలని తెలిపారు.అంతేగాక పట్టణంలో బీటీ రోడ్లు స్ట్రీట్ లైట్లు తాగునీరు సాగునీరు అందించాలని
అమరావాది,క్యాతనపల్లి,దొరగారి పల్లి చెరువులకు పూడికలు తీసి అభివృద్ధిలో తీసుకువెళ్లాలని కోరారు.పట్టణంలోని మసీదులు,దేవాలయాలు,చర్చిలకు పట్టాలు ఇవ్వాలని కోరారు.రామకృష్ణపూర్ కు పూర్వ వైభవం రావాలంటే ఓపెన్ కాస్ట్ కు అసలు వ్యతిరేకం కాదని పట్టణ అభివృద్ధికి సింగరేణి యాజమాన్యం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని పట్టణంలోని ఠాగూర్ స్టేడియంను మరింత అభివృద్ధిలో తీసుకువెళ్లాలని తెలిపారు.ఆ ప్రజాభిప్రాయ సేకరణకు బెల్లంపల్లి సబ్ డివిజన్లోని పోలీసులు అలాగే సింగరేణి ఎస్ అండ్ పిసి సిబ్బంది పెద్దఎత్తున ఉద్యోగరీత్యా బందోబస్తు నిర్వహించారు.ఆ ప్రోగ్రాంకు ఆర్కే ఫోర్ గడ్డకు చెందిన బాధిత కుటుంబాలు ముందుగా ర్యాలీగా తరలివచ్చి వాళ్లకు న్యాయం చేయాలని సింగరేణి యాజమాన్యం సహాయం అందించాలని నిరసనలు తెలిపారు.ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఆ ప్రజాభిప్రాయ సేకరణ చాలా రసవత్తరంగా సాగింది.రాజకీయ పార్టీల నాయకులు సింగరేణి కార్మిక సంఘం నాయకులు చేరుకొని వాళ్ల యొక్క అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఆర్కేపిఓసి ప్రాజెక్టు ఫేజ్ -2కు ఎవరు కూడా వ్యతిరేకం కాదని సింగరేణి యాజమాన్యం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చాలని లేనియెడల ఆందోళనలు కూడా ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.అనంతరం మందమర్రి జిఎం ఎన్.రాధాకృష్ణ,మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ పి.చంద్రయ్యలు అక్కడికి వచ్చిన ప్రజలందరిని కూడా ఉద్దేశించి మాట్లాడారు.ఆ ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అందరి అభిప్రాయాలను పక్కాగా రికార్డు చేసినట్లు తెలిపారు.దాంతో సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం దృష్టికి ఆ నివేదికను పంపిస్తామని బాధితులకు తగిన సహాయ సహకారాలు అందే విధంగా కృషి చేస్తామని ప్రకటించారు.ఆ ప్రజాభిప్రాయ సేకరణలో సుమారు నలభై ఏడు మంది వాళ్ళ యొక్క అభిప్రాయాలు వ్యక్తం చేశారు అలాగే నలభై ఆరు మంది బాధితుల యొక్క వినతి పత్రాలను అడిషనల్ కలెక్టర్,పర్యావరణ శాఖ అధికారికి సమర్పించారు.ఆ కార్యక్రమంలో మందమర్రి జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ,మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ పి.చంద్రయ్య,పర్యావరణ శాఖ నిజామాబాద్ ఇంజనీర్ లక్ష్మణరావు ప్రసాద్,బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,ఆర్కేపి ఎస్ఐ జి.రాజశేఖర్,క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ జి.రాజు,మందమర్రి తహసిల్దార్ పి.సతీష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు,సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య,ఎండి.అబ్దుల్ అజీజ్,సిపిఐ జిల్లా పట్టణ కార్యదర్శులు రామడుగు లక్ష్మణ్,మిట్టపల్లి శ్రీనివాస్,ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,అక్బర్ అలీ,హెచ్ఎంఎస్ నాయకులు పార్వతి రాజిరెడ్డి,జక్కుల శ్రీనివాస్,ఐఎన్టియుసి నాయకులు కాంపల్లి సమ్మయ్య,బిఆర్ఎస్ నాయకులు రాజా రమేష్,మేడిపల్లి సంపత్,బిజెపి నాయకులు బంగారు వేణుగోపాల్, సిపిఎం నాయకులు ఎస్.వెంకటస్వామి,బిఎంఎస్ నాయకులు రమేష్,మందమర్రి ఏరియాలోని అన్ని విభాగాలకు చెందిన అధికారులు,పట్టణానికి చెందిన ప్రజలు,పోలీసు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు ప్రగతి వెలుగులు నా హామీ

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- గ్రామాల్లో మంచివారిని సర్పంచులుగా ఎన్నుకోండి
-ఏకగ్రీవం.. అభినందనీయం..
- కలిసి పని చేస్తే గ్రామాల అభివృద్ధి..
- పార్టీలకు అతీతంగా నిర్ణయం హర్షనీయం..
-అయ్యవారిపల్లి అభివృద్ధికి కృషి చేస్తా..
- మా పార్టీ బలపరిచిన సర్పంచులను గెలిపించండి..



ఎన్ని పార్టీలు ఉన్నా అందరూ ఒక వేదిక మీదకు వచ్చి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా తలచి ఏకగ్రీవం వైపు అడుగులు వేయడం అభినందనీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ పదవి ఏకగ్రీవం కావడంతో బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో సర్పంచ్ గా ఎన్నికైన గోపాల్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిడి లేకుండా, ఎలాంటి ప్రలోభాలకు ఆస్కారం కలిగించకుండా ప్రజాస్వామ్యబద్ధంగా సర్పంచ్ పదవిని ఏకగ్రీవం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఇందుకోసం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఉపసంహరించుకున్న అభ్యర్థులు, సహకరించిన గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని 153 పంచాయతీలలో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ జరగడం శుభ పరిణామం అన్నారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటీని, ఉపసంహరణల కార్యక్రమాలు పూర్తయ్యాయని, ఇక మరికొద్ది రోజుల్లో జరగబోయే ఎన్నికలు కూడా అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా జరుగుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాలను అభివృద్ధి దిశగా నడిపిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతుందని, గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ బలపరిచిన వారు అదే విధంగా మంచి అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు..

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ బెల్లంపల్లి, తాండూరులో బిజెపి నాయకుల రాస్తారోకో

**తెలుగు వెలుగు ప్రతినిధి మంచిర్యాల జిల్లా డిసెంబర్ 3:**
హిందూ దేవుళ్ళను కించ పరుస్తూ ఎగతాళి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్ హైందవ జాతికి క్షమాపణ చెప్పాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. ఈ రోజు బెల్లంపల్లిలో ఆయన వ్యాఖ్యలకు నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. తాండూరు మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా కొయ్యల ఏమాజి మాట్లాడుతూ పెళ్లి కాని వారికి ఒకరు, తాగే వారికి ఒకరు, పప్పు అన్నం తినే వారికి ఒకరు ఇలా ఎంత మంది దేవతలు ఉంటారని అవమాన పరుస్తూ ఎగతాళి చేయడం తన స్థాయిని మరిచి



మాట్లాడారని అన్నారు. హిందువుల ఓట్లతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదని విమర్శించారు. నువ్వు ఏ మతంలో పుట్టావు, నీ కుటుంబ సభ్యులు ఏ దేవతలను పూజిస్తారో తెలపాలని డిమాండ్ చేశారు. గతంలో హిందుగాల్లు బొందుగాళ్లు అని నోరు జారిన కేసిఆర్ ను బొంద పెట్టారని, నీకు కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. బెల్లంపల్లి లో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బిజెపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. తాండూరులో రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు బలవంతంగా రోడ్డుపై నుండి తొలగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి, తాండూరు మండల అధ్యక్షులు భరత్ కుమార్, సీనియర్ నాయకులు పులగం తిరుపతి, శేషగిరి, కృష్ణదేవరాయలు, జిల్లా కౌన్సిల్ శ్రవణ్ కుమార్, పుట్ట కుమార్, నర్సింగ్, సంగీత, కళావతి, సుమ, నవీన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పంచ గిరీష భక్త సమాజం ఆధ్వర్యంలో 30 వార్షికోత్సవ వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
పంచగిరిషా భక్త సమాజం 30 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా భక్త సమాజం ఆధ్వర్యంలో 30వ వార్షికోత్సవ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో నిర్వహించారు. ఈ మహోత్సవం చంద్రశేఖర్ గురుస్వామి, రామకృష్ణ గురుస్వామిల పర్యవేక్షణలో భజన సామ్రాట్ పి.వి. సుబ్బారావు అత్యంత భక్తిరసభరిత భజనలతో మహా పడిపూజ ఘనంగా జరిగింది.ఈ పవిత్ర కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి దివ్యదర్శనం పొందారు.అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ






పంచగిరిషా భక్త సమాజం గత మూడు దశాబ్దాలుగా భక్తి, సేవ, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరంగా సేవలందిస్తోందనీ భక్తుల ఏకత్వమే ఈ సమాజానికి నిజమైన బలం అని పేర్కొన్నారు.

# వరంగల్ కు మొంథా తుఫాన్ కారణంగా జరిగిన నష్టానికి కేంద్రం తక్షణ సాయం వెంటనే అందించాలి

» అమృత్ 2.0 కింద ప్రత్యేక నిధులు విడదల చేయాలి
» జి డబ్ల్యు ఎం సి మౌలిక వసతులపై హై లెవల్ ఆడిట్ చేయాలి
» రియల్-టైమ్ మానిటరింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలి
» రోడ్లు-డ్రైనేజ్ పునరుద్ధరణకు ప్రత్యేకంగా 100 కోట్లు మంజూరు చేయాలి
» వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్దే నా ద్యేయం
» వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 3**
వరంగల్ నగరంలో అక్టోబర్‌లో మ్నెంథా తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలు, తుఫాను వల్ల కలిగిన భారీ నష్టంపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో జీరో అవర్‌లో గళమెత్తారు . గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 200 మిల్లీమీటర్లకు పైగా వర్షం కురవడంతో శివనగర్, ఎన్ఎన్‌నగర్, డీకేనగర్ సహా 45 కాలనీలు తీవ్రంగా మునిగిపోయాయని ఎంపీ వివరించారు. పోతన రోడ్, భద్రకాళి-పాలిటెక్నిక్ రోడ్, ములుగు రోడ్, బొండివాగు, పోచమ్మమైదాన్ 80 అడుగుల రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలతో నిండిపోయాయని, కొన్నిచోట్ల రహదారులు నదులుగా మారాయని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. ఆ సమయంలో ఒక గర్భిణిని ట్రాక్టర్‌లో తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. భారీ వర్షాల సమయంలో 1,200 మందిని 12 రిలీఫ్ క్యాంపులకు తరలించాల్సి వచ్చిందని ఎంపీ వెల్లడించారు. ఏ ఎం ఆర్ యు టి - స్మార్ట్ సిటీల కింద చేపట్టిన డ్రైనేజీ పనులు 66% మాత్రమే పూర్తికావడంతో ఈ దుర్ఘటన మరింత పెరిగిందన్నారు. ఇది పూర్తిగా ప్రణాళికా వైఫల్యం అని వ్యాఖ్యానించారు. ఏ ఎం ఆర్ యు టి 2.0 కింద ప్రత్యేక నిధులు మార్చి 2026లోగా విడుదల చేయాలని, జి డబ్ల్యు ఎం సి మౌలిక వసతులపై ఉన్నత స్థాయి ఆడిట్ ఆదేశించాలని, రహదారి పునర్నిర్మాణానికి రూ. 100 కోట్లు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కేంద్రాన్ని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు. హెరిటేజ్, స్మార్ట్ సిటీ అయిన వరంగల్ ప్రతి సంవత్సరం వర్షాలతో విధ్వంసం కాకుండా, కేంద్ర ప్రభుత్వం శాశ్వత పరిష్కార దిశగా మౌలిక వసతులు కల్పించాలని ఎంపీ డా.కడియం కావ్య కోరారు.

# ఐక్యతతోనే హక్కుల సాధన

» పెరిక కుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి
» జిల్లాకు ఒక ఆత్మగౌరవ భవనం కట్టిస్తాం
» పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య
» ములుగు జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా పల్నాటి నాగేశ్వరరావు, సాయిని శ్రీనివాస్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 3**
సకల సామాజిక రంగాల్లో పెరిక కుల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలని తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యర్రంశెట్టి ముత్తయ్య విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో బుధవారం జరిగిన పెరిక కుల ములుగు జిల్లా సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పెరిక కుల ఐక్యతతోనే హక్కులు సాధించవచ్చని, ప్రభుత్వ సహకారంతో తెలంగాణలో ప్రతి జిల్లా కేంద్రంలో పెరిక కుల ఆత్మగౌరవ భవనాలను నిర్మించడమే లక్ష్యంగా రాష్ట్ర సంఘం పనిచేస్తుందని అన్నారు. వ్యవసాయ రంగం పునాదిగా జీవనం కొనసాగిస్తున్న పెరిక కులస్తులు ఇటీవలి కాలంలో రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణిస్తున్నారని, పెరిక కులస్తులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతామని అన్నారు.

ఈ సదస్సులో పాల్గొన రాష్ట్ర అధికార ప్రతినిధి సాయిని నరేందర్ మాట్లాడుతూ రానున్న కాలమంతా బి.సి శఖమని, పెరిక కులస్తులు సామాజిక చైతన్యంతో రాజకీయ వాటా సాధించాలని, సకల అభివృద్ధికి రాజకీయాలు పునాదని అలాంటి రాజకీయాల్లో, సామాజిక ఉద్యమాల్లో పెరిక కులస్థుల అభివృద్ధికి పాటుపడుతామని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 80 ఏండ్లు కావస్తున్నప్పటికీ బి.సి లు మౌళిక రంగాల్లో వెనకబడ్డారని, రాజకీయాల్లో వాటా దక్కడం లేదని, చట్ట సభల్లో సమాన వాటా లేదని అన్నారు. జనాభా దామాషా ప్రకారం బి.సి రిజర్వేషన్ల కోసం జరిగే పోరులో పెరిక కులస్తులు ముందుండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పెరిక కుల అసోసియేట్ అధ్యక్షులు ఆక రాధాకృష్ణ, రాష్ట్ర ముఖ్య సలహాదారు చింతం లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి రంగారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అప్పని సతీష్, నాయకులు పూజారి సమ్మయ్య, చిలకమారి పుల్లయ్య, దంతెనపల్లి నరేందర్, చిలకమారి రాజయ్య, సాయిని మహేశ్వర్, చిలకమారి సతీష్, దంతెనపల్లి భద్రయ్య, ఎర్రంగారి సురేశ్, ముత్తినేని ఆదినారాయణ, ఆకుల శ్రీనివాస్, ఆకిరెడ్డి లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పెరిక కుల ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా పల్నాటి నాగేశ్వరరావు, సాయిని శ్రీనివాస్ లు ఎన్నిక ములుగు జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షులుగా వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన పల్నాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా సాయిని శ్రీనివాస్, అధికార ప్రతినిధిగా ధర్మపురి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా పూజారి సురేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోబడిన పల్నాటి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ములుగు జిల్లాలోని పెరిక కులస్థుల ఐక్యతకు, అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో పెరిక కుల ఆత్మగౌరవ భవనం నిర్మించి పెరిక విద్యార్థులకు చేదోడుగా నిలుస్తానని అన్నారు. వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతంలో బి.సి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. త్వరలోనే ములుగు జిల్లా పూర్తి కమిటీని నియమించి భారీ బహిరంగ సభ పెడతానని అన్నాడు. కొత్తగా ఎన్నికైన జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులు సంగని మల్లేశ్వర్, లక్కర్సు ప్రభాకర్ వర్మ, ధనేకుల కృష్ణ, కోట మల్లికార్జున్, కర్రే సురేందర్, చిడెం మోహన్ రావు, దిడ్డి మోహన్ రావు, సంగని హరికిషన్, గంప నాగరాజు, శ్రీధర్ల జగదీశ్వర్, నట్టే మోహన్ రావు, కానుగంటి శ్రీనివాస్, అంకత మల్లికార్జున్ రావు, బియ్యాని శివకుమార్ బోడకుంటి సుధాకర్ లు అభినందనలు తెలిపారు.

# వరంగల్ లో డిజిటల్ సేవల విస్తరణపై కేంద్రం దృష్టి సారించాలి

» పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య
» వరంగల్ డిజిటల్ సేవల ముందడుగుకు ఎంపీ డా. కడియం కావ్య కృషి
» ప్రజల డిజిటల్ భద్రతను మరింత పటిష్టం చేయాలి : ఎంపీ డా. కడియం కావ్య



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 3**
వరంగల్ లో డిజిటల్ సేవల విస్తరణపై కేంద్ర దృష్టి సారించాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. 5జీ సేవలు, పోస్టల్ సేవల డిజిటలీకరణ, డిజిటల్ సాక్షరత, సైబర్ భద్రతపై ఎంపీ వివరణ కోరారు. ఈ మేరకు జిల్లాలో 5జీ సేవల విస్తరణ కోసం ఇప్పటి వరకు 209 బీటీఎస్ టవర్లు ఏర్పాటు చేసినట్లు కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. దీంతో వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు మరింత విస్తరించనున్నాయని పేర్కొన్నారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా దేశవ్యాప్తంగా 1.64 లక్షలకు పైగా పోస్టాఫీసులు బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. పీఎం జి డి ఐ ఎస్ హెచ్ ఎ పథకం కింద తెలంగాణలో 12.10 లక్షల మందికి పైగా డిజిటల్ శిక్షణ అందగా, వరంగల్ జిల్లాలో 43,382 మంది లబ్ధి పొందినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా 6.39 కోట్ల మంది శిక్షణ పొంది, 4.39 లక్షల సీసీల ద్వారా ఈ కార్యక్రమం అమలైనట్లు కేంద్రం తెలిపింది. సైబర్ ముప్పులను ఎదుర్కొనేందుకు సి ఈ ఆర్ టి - ఇన్ జారీ చేసే హెచ్చరికలు, శిక్షణలు, సైబర్ స్వచ్ఛత కేంద్రం కార్యక్రమాలు, అవగాహన కీలకమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల డిజిటల్ భద్రతను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. వరంగల్ డిజిటల్ అభివృద్ధికి కేంద్రం నుంచి మరింత సహకారం అందించాలని ఎంపీ కోరారు.

# గర్భిణీ స్త్రీలు, పిల్లలకు టీకాలు సరైన సమయంలో ఇవ్వాలి







**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 3**
వ్యాధి నిరోదక టీకాల కేంద్రాలలో గర్భిణీస్త్రీలు, పిల్లలకు టీకాలు ఇప్పించడంతో పాటు గర్భిణీ స్త్రీలు పిల్లలకు సంబంధించి పోషకాహారం ఇతర జాగ్రత్తలు వివరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, హనుమకొండ డాక్టర్ ఏ అప్పయ్య సూచించారు. బుధవారం లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎనిమిది సెంటర్లకు గానుగాంధీనగర్ అంగన్వాడి సెంటర్, గోపాలపూర్ వార్డ్ ఆఫీస్ , గణేష్ నగర్ అంగన్వాడి సెంటర్ లో నిర్వహిస్తున్నటు వంటివ్యాధి నిరోదక టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. ప్రతి సెంటర్లో వ్యాక్సినేషన్ కోసం ఉన్నటువంటివడ్యూలిస్టును, అలాగే అందులో ఎంత మందికి వ్యాక్సినేషన్ చేశారు , వారికి తెలియజేయవలసిన ఫోర్ కీ మెసేజెస్, ఏ ఈ ఎఫ్ ఐ కిట్ లను , కోల్డ్ చైన్ మెయింటైన్ చేస్తున్నారా పరిశీలించడం జరిగింది. ఈ సెంటర్లలో 26 మందికి గాను 35 జోకులు ఇవ్వడం జరిగింది. గర్భిణిగా నమోదు అయినప్పటి నుంచి వారికి అన్ని జాగ్రత్తలు వివరించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా గర్భిణీ స్త్రీలకు నమ్మకం కలిగించేలా వారికి సేవలందించడం తోపాటు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు.

ఈ సందర్భంగా తమకు కొత్త హబ్ కట్టర్లు మరియు వ్యర్థాల నియంత్రణ కోసం రెడ్ మరియు బ్లాక్ బ్యాగులను అందజేయాలని డి ఎం హెచ్ ఓ గారికి విజ్ఞప్తి చేయగా త్వరలోనే అందిచేలా చూస్తానన్నారు.

గోపాల్పూర్ లో ప్రైవేట్ క్లినిక్ తనిఖీ
గోపాల్పూర్ లోని మహి మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ను స్థానిక వైద్యాధికారి డాక్టర్ హైదర్ తో కలిసి తనిఖీ చేశారు. ఆసుపత్రికి ఉన్నటువంటి అనుమతి పత్రాలను తనిఖీ చేశారు. అలాగే కంట్రోల్ అథారిటీ వారు జారీ చేసిన ఆదేశాల మేరకు మెడికల్ షాపులలో ఎంటీపి కిట్లను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మకూడదని, వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు.

# అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి






**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 3**
అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండ లోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్నారులు నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. తదనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. అంగ వైకల్యంతో పుట్టడం పిల్లల తప్పు కాదని అలాంటి పిల్లలను సమాజంలో చిన్న చూపు చూడటం మంచిది కాదని తెలిపారు. అంగవైకల్యం కలిగిన పిల్లలను ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందని అన్నారు. దాదాపు 200మంది మానసిక వికలాంగ పిల్లలకు మల్లికాంబ మనోవికాస కేంద్రం అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. మల్లికాంబ మనోవికాస కేంద్రానికి నావంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. పిల్లల ఆరోగ్యం పట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ వారితో మాట్లాడి ఇక్కడికే వచ్చి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేసే విధంగా చూస్తానని తెలిపారు. ఈ సంక్రాతి పండుగకు మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని పిల్లలందరికి కొత్త యూనిఫామ్స్ అందిస్తానని, సంక్రాతి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి పిల్లలతోనే జరుపుకుంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మల్లికాంబ మనివికాస కేంద్రం నిర్వాహకురాలు రామలీల, జాయింట్ సెక్రెటరీ ప్రొఫెసర్ పద్మ, ఈసి మెంబర్ బండ సదానందం, కళ్యాణ్, సిబ్బంది, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 6న జరిగే అఖిలభారత పాపిస్టు వ్యతిరేక సదస్సును జయప్రదం చేయండి




» పోస్టర్ ఆవిష్కరించిన సామాజిక, ప్రజా విద్యార్థి,సంఘాలు.

**తెలుగు వెలుగు హనుమకొండ, డిసెంబర్ 3**
ఈనెల డిసెంబర్ 6న హైదరాబాద్ ఎల్బీనగర్లో జరిగే అఖిలభారత ఫాఫీస్ట్ వ్యతిరేక సదస్సును విజయవంతం చేయాలని సామాజిక, ప్రజా విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చారు. దేశం నేడు సంక్లిష్టమైన పరిస్థితుల్లో ఉందని నరేంద్రమోడీ పాలనలో కార్పొరేట్ నరేంద్రఅనుకూల నయా ఉదారవాద విధానాల కింద నలిగిపోతూ.. సి ఏ ఏ ఎన్ ఆర్ సి విధానాలను తీసుకువచ్చి ప్రజల మధ్య మత విద్వేష పూరిత కార్యాచరణను తీసు కు వస్తూ ఆర్ఎస్ఎస్ యొక్క సైదానిక ఆర్ఎస్ఎస్ యొక్క సైదానిక విధానాలను ఆర్ఎస్ఎస్ యొక్క సైద్ధాంతిక మార్గదర్శకం ప్రవేశపెట్టి మనస్ఫూర్తిని మను నియమాలను అనుకున్న ప్రకారం భారతదేశంలో సాగిస్తుంది పేద ప్రజల్ని విభజిస్తూ పాలిస్తుందని, కార్పొరేట్ ప్రపంచీకరణ విధానాలను తమకు అనుకూలంగా మలు సుకుంటుందన్నారు. ఇలాంటి సందర్భంలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చారువాక రాష్ట్ర అధ్యక్షులు సైంటిఫిక్ స్టడీ ఫోరం, మండల కుమారస్వామి టీయూసీఐ హనుమకొండ కన్వీనర్, ప్రవీణ్ కుమార్ భారత్ బచావో నాయకులు, గడ్డం శరత్ సి పి యు ఎస్ ఐ డి బి ఎస్ వి వరంగల్ జిల్లా కార్యదర్శి, సంపత్ కుమార్ పిడిఎస్యు జిల్లా కమిటీ సభ్యులు, రాచర్ల బాలరాజు సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ వరంగల్ కార్యదర్శి,గురుమిళ్ల రాజు సామాజిక కార్యకర్త, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 3**
నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామినేషన్ల ప్రక్రియను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం పరిశీలించారు. హనుమకొండ జిల్లాలో మూడో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన దామెర క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో దామెర, ల్యాదెళ్ళ గ్రామ పంచాయతీలకు, ఒగ్లాపూర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఒగ్లాపూర్, దమ్మన్నపేట గ్రామ పంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరిస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఉన్న ఎలక్షన్ నోటీస్, రిజర్వేషన్ల జాబితా లను పరిశీలించారు. ఆర్వోలు, ఏఆర్వోలతో నామినేషన్ల ప్రక్రియ గురించి కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఏర్పాట్లను, నామినేషన్ల ప్రక్రియను ఎంపీడీవో కల్పన జిల్లా కలెక్టర్ కు వివరించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బంది, పోలీస్ భద్రత గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు

గురువారం డిసెంబర్ 4 2025

# మహా ధర్నాలో సమస్యలపై నినదించిన జర్నలిస్టులు





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 3**

టీయుడబ్ల్యూజె (ఐజేయూ) రాష్ట్ర కమిటీ ఆద్వర్యంలో హైదరాబాద్ లో బుధవారం మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహా ధర్నాలో జిల్లా నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొని సమస్యలపై నినదించారు. ఈ సందర్భంగా ధర్నాలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రామ్ నారాయణ, ఐజేయూ జాతీయ నాయకులు దేవులపల్లి అమర్, వై. నరేందర్ రెడ్డి, కె. సత్యనారాయణ, ఎంఎ. మాజిద్, నగునూరి శేఖర్ తదితరులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో చేస్తున్న జాప్యాన్ని నిరసించారు. తక్షణమే అక్రిడిటేషన్ కార్డుల పాలసీని ప్రకటించాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, వృత్తి కమిటీలను ఏర్పాటు చేయాలని, చిన్న, మధ్య తరహా పత్రికలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జిల్లా నుండి పాల్గొన్న యూనియన్, ప్రెస్ క్లబ్ నాయకులు రాష్ట్ర, జాతీయ నాయకులతో కలిసి సమస్యలపై నినాదాలు చేశారు. జిల్లా నుండి తరలి వెళ్లిన వారిలో టీయుడబ్ల్యూజె (ఐజేయూ) రాష్ట్ర హౌసింగ్,వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణుమాధవ్,కంకనాల సంతోష్, జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య,కోశాధికారి బోళ్ల అమర్, యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు నల్లాల బుచ్చిరెడ్డి,నార్లగిరి యాదగిరి డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్,సిహెచ్ సోమనర్సయ్య, ఎం. రాజేంద్ర ప్రసాద్, సాయిరాం,వలిశెట్టి సుధాకర్,కె.దుర్గా ప్రసాద్, ఎండి నయీం పాషా,శ్రీహరి రాజు, బి. విజయ్ రాజ్,యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా న్యాయవాద దినోత్సవ వేడుక

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 3**





భారతదేశపు మొదటి రాష్ట్రపతి, న్యాయవాది బాబు రాజేంద్రప్రసాద్ గారి జయంతి & న్యాయవాద దినోత్సవం సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో వరంగల్ బార్ అసోసియేషన్ అంబేద్కర్ హాలులో బాబు రాజేంద్రప్రసాద్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది తర్వాత రాజేంద్రప్రసాద్ గారి గురించి పలువురు న్యాయవాదులు మాట్లాడారు . ఈ కార్యక్రమానికి వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వలుస సుధీర్ అధ్యక్షత వహించగా జనరల్ సెక్రటరీ డి. రమాకాంత్, జాయింట్ సెక్రటరీ ముసిపట్ల శ్రీధర్ గౌడ్, లేడీ జాయింట్ సెక్రటరీ రేవూరి శశిరేఖ, ట్రెజరర్ సిరుమళ్ల అరుణ, సీనియర్ ఈసీ మెంబర్ ఇజ్జగిరి సురేష్ ఈసీ మెంబర్ మద్రి రాజు , తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్సా జనార్ధన్ మరియు మహిళా న్యాయవాదులు కవిత, శ్రీలత,శృతి, స్వర్ణ, అనిత,వీణ, జయశ్రీ ,చాముండేశ్వరి, సింధూజ, సంధ్య, రేఖ, శ్రీవాణి మొదలగు మహిళా న్యాయవాదులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కోటేశ్వరరావు, రామగోని నరసింహారావు, దయాన్ శ్రీనివాస్, గంజి గణేష్, తాళ్లూరి దిలీప్, విజయ్ కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొని న్యాయవాద దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో శ్రీ రామానుజన్ ఒలింపియాడ్ స్కూల్‌కు జిల్లా స్థాయిలో 3వ స్థానం

» సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన పాఠశాల అధినేత డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి – అరుణ రెడ్డి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 3**











జన విజ్ఞాన వేదిక %–% జిల్లా కమిటీ, ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి (హనుమకొండ) ఆధ్వర్యంలో నవంబర్ 28న నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ %–% 2025 లో శ్రీనివాస రామానుజన్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరుస్తూ జిల్లా స్థాయిలో 3వ స్థానాన్ని సాధించారు..ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు: ఎం. అకిరానంద్, బి. అశ్విత, ఏ. నందు..వారి ప్రతిభకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రశంసలు తెలియజేశారు. విజయానికి కారణాలు: సమిష్టి కృషి విద్యార్థుల ఈ విజయానికి పాఠశాల ఉపాధ్యాయుల నిబద్ధత, అకాడమిక్ టీమ్ ప్రణాళిక, వార్డెన్స్%–%ట్యూటర్స్ పర్యవేక్షణ,తల్లిదండ్రుల సహకారం ప్రధాన కారణాలని పాఠశాల అధినేతలు పేర్కొన్నారు. పాఠశాల అకాడమిక్ కో–ఆర్డినేటర్లు, సబ్జెక్టు టీచర్లు నిరంతరం విద్యార్థులను ప్రోత్సహించిన తీరు ప్రశంసనీయం. స్కూల్ యాజమాన్యం అందరికీ అభినందనలు తెలియజేసింది. పాఠశాల అధినేత డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి సందేశం: వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులతో పోటీపడి, మా విద్యార్థులు జిల్లాలో మూడో స్థానం సాధించడం పాఠశాల కోసం గర్వకారణం. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం గురువుల ప్రధాన భాద్యత. చదువు మాత్రమే కాదు, అన్ని రంగాల్లో అవగాహన పెంపొందేలా విద్యార్థులను మార్గనిర్దేశనం చేయాలి. ప్రతి విద్యార్థిలో ఒక ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, దాన్ని గుర్తించి తీర్చిదిద్దితే వారు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి అన్నారు. అలాగే, విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించడంలో జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ టెస్ట్ ఎంతో దోహదం చేస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా వారు విద్యార్థుల విజ్ఞాన విస్తరణలో చేస్తున్న సేవ ప్రశంసనీయం” అని పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ అరుణ రాజిరెడ్డి అభినందనలు పోటీలో మెరిసిన విద్యార్థులను అభినందిస్తూ, “ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో విశ్వాసం, శాస్త్రీయ దృక్పథం, సమస్యల పరిష్కార నైపుణ్యాలు పెంపొందిస్తాయి. మా టీచర్లు చూపిస్తున్న కృషి ఫలితమే ఈ విజయం” అన్నారు.

విద్యార్థుల ధన్యవాదాలు

తమకు అందించిన మార్గదర్శకతకు, ప్రోత్సాహానికి, నిరంతర సహకారానికి పాఠశాల అధినేత డాక్టర్ ముచ్చ రాజిరెడ్డికి, కరస్పాండెంట్ అరుణ రాజిరెడ్డికి, ఉపాధ్యాయులకు.. ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అరుణ రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల మనే భావనకు దూరంగా ఉండాలి

» వరంగల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి, నిర్మల గీతాంబా భరోసా

**తెలుగు వెలుగు ప్రతినిధి న్యాయవిభాగం, డిసెంబర్ 3**





జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయి కుమార్ అధ్యక్షతన ఆటోనగర్, వరంగల్ లోని లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్ లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంధ విద్యార్థులకు బ్రెయిలీ లిపి పేపర్లను, బిస్కట్లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... “అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. దివ్యాంగులకు న్యాయస్థానం ఏవిధంగా తోడ్పడుతుందో వివరించారు. దివ్యాంగుల హక్కులు అందరితో సమానంగా ఉంటూ, కొన్ని ప్రత్యేకమైన హక్కులను కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ఎటువంటి వైకల్యం కలిగి ఉన్నా సరే వారందరికీ ఉన్నత చదువుల కోసం 5%, ప్రభుత్వ ఉద్యోగాలలో 4%, ప్రభుత్వేతర ఉద్యోగాలలో 5% రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. దివ్యాంగులు అయినంత మాత్రాన ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర ఉద్యోగాలలో అనర్హులుగా నిర్ధారించడానికి వీలు లేదన్నారు.

ప్రతీ న్యాయస్థానాలలో దివ్యాంగులకు సంబంధించిన ప్రత్యేక ఏర్పాట్లను (వీల్ చైర్లు, టాయిలెట్స్ తదితర) అందుబాటులో ఉంచడం జరిగిందని దివ్యాంగులకు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయవాదిని సమకూర్చి, వారి కేసులను ఉచితంగా వాదించే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగులు ఎటువంటి మానసిక ఒత్తిడిలకు గాని మరేయితర వేధనలకు గురికాకూడదని, మానసిక ధైర్యాన్ని కోల్పోకూడదని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులు అధిక ప్రతిభ గలవారని, మిగతా వాళ్లతో వాళ్లు తక్కువ కాదని నిరూపించాలని తెలిపారు. ఎటువంటి సహాయ సహకారాలకైననూ న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి, తగిన సహాయం పొందవచ్చునని తెలియజేశారు. దివ్యాంగులకు ప్రత్యేకమైన క్రీడలు, పోటీలు ఉన్నందున, వాటిలో చురుకుగా పాల్గొని, తమ ప్రతిభను చూపాలని తెలిపారు. ఈ సందర్భంగా అంధ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను చూసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ పాండు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.శ్రీనివాసరావు, లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్ మేనేజ్మెంట్ మణిశంకర్, ప్రిన్సిపల్ కళ్యాణి, టీచర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ హమాలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

» రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వరుడు

**తెలుగు వెలుగు వరంగల్ డిసెంబర్ 03**




వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ హమాలీల నిరసన కార్యక్రమం బుధవారం యూనియన్ అధ్యక్షులు ఎస్.కె హాఫీజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి కార్మికులతో కలిసి రాష్ట్ర అధ్య క్షులు గుంపెల్లి మునీశ్వర్ ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్ హమాలి దడువాయ్ స్వీపర్ చాట మరియు ఎడ్లబండ్ల కార్మికులు మార్కెట్ యార్డ్ లో దాదాపు 6000 మంది హమాలీలు పనిచేస్తున్నారు. అర్హులైన హమాలిలీలందరికీ లైసెన్స్ లు ఇవ్వలని గత కొన్ని సంవత్సరాలుగా పని చేసి వయసు పైబడి పనిచేయలేని పరిస్థితిలో పని మీద నుండి వెళ్లిపోవడం జరిగిందని, తర్వాత వచ్చిన కొత్తగా హమాలీ కార్మికులు లైసెన్సులు గుర్తింపు కార్డు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వ్యవసా మార్కెట్ హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా మార్కెట్ యార్డ్ లో పనిచేసే సమయంలో మంచినీటి సౌకర్యం మరుగుదొడ్లు, యూనిఫామ్ గుమస్తా, దాడువాయికి విశ్రాంతి గది ఉన్నట్టుగా మార్కెట్ హమాలి కార్మికులకు విశ్రాంతి గది సౌకర్యం కల్పించాలని, సైకిల్ పెట్టుకోవడానికి సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు మార్కెట్లో పనిచేసేటప్పుడు పని మీద నుంచి వెళ్ళిపోయినప్పుడు యాక్సిడెంట్ జరిగి వారి యొక్క కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉన్నది కాబట్టి గత ప్రభుత్వం ఒక లక్ష రూపాయల నుండి రెండు మూడు లక్షల పెంచింది కానీ జీవో ఇవ్వకుండా అలసత్వం చేయడం వల్ల నష్టం జరిగింది కాబట్టి ఇకముందు అటువంటి పరిస్థితి రాకుండా మార్కెట్ యార్డ్ కు వచ్చే సమయంలో ఇంటికి వెళ్లే సమయంలో గానీ ప్రమాదం జరిగితే పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హమాలి దాడువాయి చాట స్వీపర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కృష్ణ, పిట్టల వెంకన్న , గంధం భాస్కర్, గోర్రె శేఖర్, గాజర్ల శ్రీనువాస్ గొల్ల కుమార్, రాంబాబు, రాజు , కంప జనర్ధన్, కంప రాజు, G. కమలకర్, మనోహర్, దాసు, సది ,సెంసు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగాలి

» మహిళా శిశు దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం
» అలరించిన దివ్యాంగుల సాంస్కృతిక ప్రదర్శనలు
» హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 3**







దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. దివ్యాంగుల నుండి నేర్చుకోవాల్సిన చాలా విషయాలు మనకెంతో ఉన్నాయని, ఇక్కడ మీరు చేసిన ప్రదర్శనలతో తెలుస్తుందని పేర్కొన్నారు. ఏదో కావాలి అనుకునే మిగతా వారి కంటే ఉన్నంతలోనే మీరంతా ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ కార్యక్రమం ద్వారా తెలుస్తుందన్నారు. మిగతా వారితో దయ, కరుణ, సహానుభూతి, ఆత్మ గౌరవం, ఆత్మవిశ్వాసంతో ఉంటారని అన్నారు. ఇలాంటి లక్షణాలు అందరిలో ఉంటే ఇంకా ఎక్కువగా పరస్పర గౌరవం సమాజంలో ఉంటుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. పెన్షన్లు, భవిత కేంద్రాలు, స్కాలర్ షిప్పులు, ప్రత్యేక స్వయం సహాయక సంఘాలు, విద్యా, ఉపాధి, గృహ కల్పనలో దివ్యాంగులకు ప్రత్యేక కోటా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మనమున్న ఈ సమాజంలో మీరు కూడా ఎంతో ముఖ్యమైన భాగం అని పేర్కొన్నారు. సమాన గౌరవం ఇస్తే అందరికన్నా చాలా వేగంగా ముందుకు వెళ్తారనే ఉద్దేశంతోనే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చాలామంది ఎన్నో నైపుణ్యాలు కనబరిచారని, మంచి చిత్రకారులు, డాన్సర్లు సింగర్లు ఉన్నారని చెప్పారు. దివ్యాంగులు కృషి పట్టుదలతో రాణిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. దివ్యంగుల శక్తి సామర్థ్యాలకు ఎలాంటి పరిమితులు, హద్దులు లేవని అన్నారు. మనం అనుకుంటే తప్ప శక్తి సామర్థ్యాలకు ఎలాంటి పరిమితులు లేవని చెప్పారు. అందుకు సమాజానికి మీరే ఉదాహరణ అని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం తరఫున దివ్యాంగులకు సహాయ సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.

దివ్యాంగుల సౌకర్యార్థం కోసం అంబేద్కర్ భవన్, కలెక్టరేట్ లో ర్యాంపు సౌకర్యం ఏర్పాటు చేయుటకు తక్షణ చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటామని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో దివ్యాంగ బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొంటారని తెలిపారు. దివ్యాంగులకు బ్యాంకు రుణాలు మంజూరు ఉంటుందన్నారు. దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలన్నారు. వేడుకలలో భాగంగా బన్ను, వికాస్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, స్పందన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ముగింపు సందర్భంగా వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలతో పాటు మెడల్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివో మేన శ్రీను, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఇసంపెల్లి జోనా, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ కె.అనితా రెడ్డి, విద్యా ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ల మహేందర్, దివ్యాంగ సంఘం ప్రతినిధులు రాజు, శ్రీనివాస్, సిడిపివో విశ్వజ, ఎఫ్ఆర్వో రవి కృష్ణ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ సుమలత, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ కోతి అంత్యక్రియలు

## » నాయకుల ఫోటోషూట్ వైరల్



**తెలుగు వెలుగు పరకాల ప్రతినిధి**

వరంగల్ నగర శివారులో బొల్లికుంట క్రాస్ రోడ్డు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక కోతి మృతి చెందింది. స్థానికులు, కొందరు నాయకులు కోతిని కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అనంతరం, బాటసారులు, స్థానికులు కలిసి కోతికి అంత్యక్రియలు నిర్వహించారు. ఎన్నికల సమయం కావడంతో, కొందరు నాయకులు ఫోటోల కోసం ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవడం చూపరులను ఆశ్చర్యపరిచింది.

# గీసుగొండ సర్పంచ్ అభ్యర్థిగా

## » వీరగోని రాజకుమార్ నామినేషన్

**తెలుగు వెలుగు పరకాల ప్రతినిధి**



పరకాల గీసుగొండ మండల కేంద్రంలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరగోని రాజకుమార్ గీసుగొండ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. గతంలో వీరి సతీమణి వీరాగోని కవిత రెండు పర్యాయాలు ఎంపీపీగా, ఒకసారి జడ్పీటీసీగా పదవులు నిర్వహించారు. గీసుగొండలో కాంగ్రెస్ వర్గపోరులో ప్రత్యర్థులను చిత్తుచేయడానికి కంకణం కట్టుకుని నామినేషన్ వేశారు. జిల్లాలో కాంగ్రెస్ నాయకులుగా మంచి పేరున్న నాయకులుగా వీరు వెలుగుతున్నారు.

# చింతల్ పేట్ లో కాంగ్రెస్ శుభారంభం



**గాజెంగి మహేశ్వర్,తెలుగు వెలుగు మెటుపల్లి**

చింతల్ పేట గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ తోట్ల చిన్నయ్య గారికి, హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి.

స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాభిమానంతో తిరుగులేని విజయాలు సాధిస్తుందని మహేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్లలో రైస్ మిల్లును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**కొండబత్తిని అమర్ నాథ్, తెలుగు వెలుగు కోరుట్ల**



కోరుట్ల మండల కేంద్రంలోని రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ బిఎస్ లత బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని, సెంటర్ నిర్వాహకులతో సమన్వయం చేసుకోవాలని యజమానులకు సూచించారు. రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య కూడా పాల్గొన్నారు.

# మార్కండేయ మందిర నిర్మాణానికి ప్రొఫెసర్ విరాళం

**గాజెంగి మహేశ్వర్, తెలుగు వెలుగు మెటుపల్లి**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో బుధవారం, నిజామాబాద్‌కు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ బొప్పరాతి మల్లయ్య (తండ్రి భూమయ్య) రూ. 1,00,116 విరాళం అందజేశారు. శ్రీ శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంలో మహారాజ పోషకులుగా సభ్యత్వం స్వీకరించారు. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాం, వారికి, వారి కుటుంబ సభ్యులకు స్వామి అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు.



# కీసరగుట్టలో కోతుల దాడులు

## » భక్తులు,స్థానికుల్లో భయాందోళన

**కరుణాకర్ మల్లిగారి, తెలుగు వెలుగు ప్రతినిధి**



మేడ్చల్ జిల్లా కీసరగుట్టలో కోతుల బెడద తీవ్రమైంది. ఆలయ పరిసరాలు, జనావాసాల్లో కోతుల దాడులు పెరిగిపోవడంతో స్థానికులు, భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల ఒక కోతి దూకుడుగా వ్యవహరిస్తూ పలువురిపై దాడి చేసింది. ఈ ఘటనలో అఖిల్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి, అతనికి 12 కుట్లు పడ్డాయి. ఆలయ సిబ్బంది ఆంజనేయులు, పూజారి వెంకటేష్ స్వల్ప గాయాలతో ప్రథమ చికిత్స పొందారు. కోతుల దాడులు నిత్యకృత్యంగా మారాయని, ఇది ఆలయ ప్రతిష్టకు, పర్యాటక అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# గుండ్లపోచంపల్లి లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం:



## » బీజేపీ ఆగ్రహం

**కరుణాకర్ మల్లిగారి, తెలుగు వెలుగు ప్రతినిధి**

గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. హిందూ దేవుళ్లపై రేవంత్ రెడ్డి చేసిన అవహేళన మాటలకు నిరసనగా ఈ ఆందోళన చేపట్టారు. జిల్లా బీజేపీ ప్రధానకార్యదర్శి అమరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ, హిందువులంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని, హిందూ దేవుళ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పెళ్లికాని వారికి హనుమంతుడు, మందుతాగేవారికి మరో దేవుడు అని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అహంకారపూరితమైనవని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకోవాలని, కేవలం రాహుల్ గాంధీ మెప్పు కోసం రేవంత్ రెడ్డి ఎంత ప్రయత్నించినా ప్రయోజనం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా వజ్రేష్ యాదవ్ యాదవ్



## » నియామకం పత్రం అందజేత

**కరుణాకర్ మల్లిగారి, తెలుగు వెలుగు ప్రతినిధి**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తోటకూర వజ్రెష్ యాదవ్ నియమితులయ్యారు. మంగళవారం పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లు వజ్రెష్ యాదవ్ కు నియామక పత్రం అందజేశారు. రాబోయే గ్రేటర్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం కోసం బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నూతన అధ్యక్షుడు అధిష్టానం నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీని జిల్లాలో బలమైన శక్తిగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

# మేడ్చల్ లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

## » బిజెపి ఆగ్రహం



**కరుణాకర్ మల్లిగారి, తెలుగు వెలుగు ప్రతినిధి**

మేడ్చల్ మున్సిపాలిటీలో మున్సిపల్ అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి హిందూ మతాన్ని, దేవుళ్లను అవహేళన చేసేలా వ్యాఖ్యలు చేశారని, ఇది హిందూ సమాజాన్ని బాధించిందని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ లాభాల కోసం దేవుళ్లను ఆటబొమ్మలా వాడుకుంటున్న రేవంత్ రెడ్డి వైఖరిని ప్రజలు సహించరని హెచ్చరించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని, రాహుల్ గాంధీ మెప్పు కోసం చేస్తున్న రాజకీయ అహంకారం ప్రజల తీర్పుతో ముగుస్తుందని పేర్కొన్నారు. ఈ నిరసనలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం ముందు

## » బిజెపి మెరుపు ధర్నా



**గాజెంగి మహేశ్వర్, తెలుగు వెలుగు మెటుపల్లి**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారుల అవినీతి, అక్రమాలకు నిరసనగా మున్సిపల్ కార్యాలయం ముందు మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్డు రమేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికేల నవీన్ మాట్లాడుతూ, బిల్ కలెక్టర్ నుండి కమిషనర్ వరకు అవినీతికి పాల్పడుతున్నారని, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, సానిటేషన్ విభాగాల్లో లక్షలాది రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లీకూతుళ్ల మధ్య సర్పంచ్ పదవి పోరు



**కొండబత్తిని అమర్ నాథ్, తెలుగు వెలుగు కోరుట్ల**

కోరుట్ల మండల తిమ్మాయి పల్లెలో సర్పంచ్ పదవి కోసం తల్లీకూతుళ్లు తలపడుతున్నారు. బిసి మహిళా రిజర్వ్‌డ్ స్థానంలో బీఆర్ఎస్ మద్దతుతో శివరాత్రి గంగవ్వ పోటీ చేస్తున్నారు.ప్రేమ పెళ్లి చేసుకుని కన్నవారికి దూరంగా ఉంటున్న ఆమె కూతురు సుమలత కాంగ్రెస్ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.గతంలో ప్రేమించి పెళ్లి చేసుకున్న తన భర్త కుటుంబంతో ఉన్న వైరం కారణంగా తల్లిపై సుమలత పోటీకి దిగారు.ఈ ఆసక్తికర పోరులో ఎవరు విజయం సాధిస్తారో వేచి చూడాలి.

# తిరుపతి రైల్వే స్టేషన్‌లో విస్తరణ

## భద్రత ప్రమాణాలు పాటించడం లేదన్న మధు

తిరుపతి రైల్వే స్టేషన్ ప్రత్యామ్నాయం లేకుండా విస్తరణ పనులు చేస్తున్నారని దానివల్ల ప్రయాణికులకు భద్రత సరిగ్గా లేదని సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు అన్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా రైల్వే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మధు డిమాండ్ చేశారు. రైల్వే స్టేషన్ ఇరుకుగా ఉండటం వల్ల ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని వెంటనే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు కందారపు మురళి, జి బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# 31 నుండి జనవరి 4 వరకు సిఐటియు మహాసభలు

**- జగదాంబ సెంటర్లో సిఐటియు పైలాన్ ఆవిష్కరణ**

డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరగనున్న సిఐటియు అఖిలభారత మహాసభల ప్రచారం వేగవంతమైంది. ఈ క్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు వై రాజు ఆధ్వర్యంలో విశాఖలోని జగదాంబ సెంటర్లో ఉన్న క్లాక్ టవర్ వద్ద సిఐటియు పైలాన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జగదాంబ ప్రధాన కార్యదర్శి కర్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకి ఒకసారి ఆల్ ఇండియా మహాసభలు జరుగుతాయని, అలాగే ఈ మహాసభలు మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాలకు ఆల్ ఇండియా నాయకత్వం జరగవలసిన ఉద్యమాలను తీర్మాలను చర్చించి కార్యాచరణ చేయటానికి నిర్ణయాలు జరుగుతాయని అన్నారు. ముఖ్యంగా లేబర్ కోడ్స్ వచ్చిన తర్వాత కార్మికుల జీవితం దుర్భరంగా ఏర్పడుతుందని, ఈ లేబర్ కోర్సు రద్దు చేసే వరకు పోరాడుతామని తెలియజేశారు. యువజన నాయకులు గణెళిష్ మాట్లాడుతూ జనవరి 4న జరగబోవు ర్యాలీలో యువకులు, కార్మికులు, నగర ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఈశ్వరరావు మెడికల్ రిప్రజెంట్ యూనియన్ నాయకులు చంద్రమౌళి రిప్రజెంటేటివ్ యూనియన్ నాయకులు కళాధర్, తదితరులు పాల్గొన్నారు.

# వర్వేరు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం

## - ఖమ్మంలో ముగ్గురు..మహబూబాబాద్‌లో ఒకరు మృతి

రెండు వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం చెందారు. ఖమ్మం ప్రమాదంలో ముగ్గురు, మహబూబాబాద్ జిల్లాలో ఒకరు మృతి చెందారు. ఖమ్మం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సత్తుపల్లి మండలం కిష్టాపురం వద్ద అదుపుతప్పిన కారు డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.మృతులను సిద్దేశీజాయ్ (18), సాదిక్ (16), శశి (12)గా గుర్తించారు. చంద్రుగొండ నుంచి సత్తుపల్లికి వెళు ్తండగా ఈ ప్రమాదం జరిగింది. ఇక మహబూబాబాద్ జిల్లాలో లారీని ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన మహబూబాబాద్ మండలం జమాండ్లపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. రైల్వే డిపార్ట్‌మెంట్‌లో జేఈఈగా పనిచేస్తున్న భగవత్ అనే వ్యక్తి లారీని వెనుక నుంచి ఢీకొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచార మిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేపట్టారు.

# కాసాలలో “సర్పంచ్” పదవి ఎవరిని వరించునో..?

- పదవి కోసం డీ.. అంటే డీ.. అంటున్న అందోల్ శరత్ చంద్ర, కోటముల వెంకటేశం
- కాసాల గ్రామస్తుల చూపు యువత వైపే మొగ్గు
- ఇద్దరు విద్యావంతులే ఎవరిని వరించినో ఈ పదవి







**తెలుగు వెలుగు డిసెంబర్ 3 సంగారెడ్డి జిల్లా స్టాపర్ కే. గోపాల్:**

హత్నూర మండలం కాసాల గ్రామంలో ఈ సారి సర్పంచి ఎన్నికలు ఉత్కంఠ భరితంగా ఉన్నాయి. సర్పంచ్ అభ్యర్థి అందోల్ శరత్ చంద్ర విజయం సాధించిన ఆరు నెలల తర్వాత కాసాల 12వ వార్డులో తెలంగాణ తల్లి చౌరస్తా దగ్గర కాసాల కమాన్ తన సొంత నిధులతో కట్టిస్తానని వాగ్దానం చేశారు. అలాగే వార్డులో మార్కెట్ యాడ్ నిర్మిస్తానని తైబజార్ మనమే భరించుకోవాలని మన వార్డు మన లెక్క అన్నాడు శరత్ చంద్ర. రాజకీయాలు నాకు అవసరం లేదు నాకు పుట్టిన ఊరును మరిచిపోవద్దని తాత, నానమ్మ, పెదనాన్న పేర్లతో ఏవిఆర్ ఫౌండేషన్ నిర్మించానని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి ఏవిఆర్ ఫౌండేషన్ ద్వారా వైకుంఠ రథం, ఆడపడుచులకు పుస్తే మెట్టెలు అందించడం, గ్రామంలో వీధి దీపాలు పెట్టించడం కూడా ఏవిఆర్ ఫౌండేషన్ చేపట్టిందని అన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం జరిగిందని అన్నాడు. గ్రామానికి గత రెండు సంవత్సరాల నుండి గ్రామంలో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. ఆస్ట్రేలియాలో ఎమ్మెస్సీ పూర్తిచేసుకుని గ్రామ అభివృద్ధి కోసం తల్లిదండ్రుల సహకారంతో ఏవి ఆర్ ఫౌండేషన్ మొదలు పెట్టారు. సేవా చేయాలనే ఆలోచన కలిగింది. ఈ క్రమంలో సర్పంచిగా గెలిచి గ్రామాభివృద్ధికి తోడ్పాటు కావాలనుకున్నాడు. అప్పటి నుండి అదే ఆలోచనతో ముందుకు సాగుతూ.. గ్రామంలో తన దృష్టికి వచ్చిన చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తూ.. గ్రామంలో పెద్ద చిన్న తేడా లేకుండా అందరితో కలిసి మెలిసి తిరుగుతూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాడు. ఊళ్లో ఎవరైనా ఆపదలో ఉన్నా, హాస్పిటల్లో ఉన్నా తన వంతు సహాయ సహకారాలు యువకుడు ఆందోలు శరత్ చంద్ర గ్రామానికి వచ్చి ఏవిఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. ఈ ఫౌండేషన్ ద్వారా శరత్ చంద్ర దృష్టికి వచ్చిన చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తూ గ్రామంలో అందరితో కలిసిపోయాడు. ఈ క్రమంలో శరత్ కు యువత ఆకర్షితులయ్యారు. ఈ విధంగా గ్రామంలో పోటీ పడి మరి సేవాకార్యక్రమాలు చేస్తూ వచ్చారు. పోటీలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కోటముల వెంకటేష్, బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి శరత్ చంద్ర మధ్య గట్టి పోటీ నెలకొననుంది. గత ఐదు సంవత్సరాల నుండి వెంకటేశ్, రెండు సంవత్సరాల నుండి శరత్ చంద్ర గ్రామంలో సర్పంచ్ కి పోటీ చేయాలని ఆలోచన వచ్చింది సేవా కార్యక్రమాలు చేశారు. కానీ కాసాల గ్రామంలో ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో తీవ్ర వర ఉత్కంఠ ఏర్పడింది. గ్రామానికి చెందిన కోటముల డిగ్రీ పూర్తి చేసుకుని కండక్టర్ ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తూ తరుణంలో కోట మూల వెంకటేశం కి గ్రామ సర్పంచి పదవి చేపట్టి గ్రామానికి సేవ చేయాలని ఆలోచన కలిగింది. ఈ క్రమంలో వెంకటేష్ గత ఐదు సంవత్సరాల కితం గ్రామానికి వచ్చి సర్పంచిగా పోటీ చేసి ఓటమి చెందాడు. ఆయన పట్టు వీడని విక్రమార్కుడు ఇలా తన కండక్టర్ ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి సర్పంచిగా గెలిచి గ్రామాభివృద్ధి చేయాలని రాజకీయాల్లోకి వచ్చాడు. అప్పటి నుండి అదే ఆలోచనతో ముందుకు సాగుతూ సర్పంచి కావాలనే కోరిక గ్రామానికి సేవ చేయాలని అనుకున్నాడు. ఇక కాసాల ఓటర్లు సర్పంచ్ కుర్చీ మీద ఎవరిని కూర్చోబెడుతారో వేచి చూడాలి మరి.

# మమ్మల్ని భారం అనుకోవద్దు.. భాగస్వాములుగా గౌరవించండి

- ఎన్పి ఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగ రెడ్డి
- షాద్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



**తెలుగు వెలుగు డిసెంబర్ 3/**

షాద్ నగర్: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి భుజంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి జేర్కొని రాజు నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో దివ్యాంగ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆశన్నగారి భుజంగారెడ్డి మాట్లాడుతూ...దివ్యాంగులను సమాజం బాధితులుగా కాకుండా సమాన భాగస్వాములుగా గుర్తించాలి. వారికి ఇతరులతో సమాన హక్కులు, అవకాశాలు, గౌరవం లభించాలి. కానీ ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయి.దివ్యాంగుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను రద్దు చేస్తూ, సమాన అవకాశాలు కల్పించడంలో ఘోరంగా విఫలమవుతున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ చరిత్రను గుర్తుచేస్తూ ఆయన మాట్లాడుతూ...1976లో ఐక్యరాజ్యసమితి 1981ని అంతర్జాతీయ దివ్యాంగుల సంవత్సరంగా, 1983-92 మధ్య కాలాన్ని దివ్యాంగుల దశాబ్దంగా ప్రకటించింది. 1992 నుంచి ప్రతి డిసెంబరు 3న ఈ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుతున్నారు.దివ్యాంగుల గౌరవం, హక్కులు, శ్రేయస్సు కోసం అవగాహన పెంచడం, వారిని రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక జీవనంలో భాగస్వాములను చేయడమే ఈ దినోత్సవ లక్ష్యమని వివరించారు.కళలు, విజ్ఞానం, క్రీడలు, ఆవిష్కరణలు , ఏ రంగంలోనైనా దివ్యాంగులు అద్భుతాలు సాధిస్తున్నారు.వారి సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పడమే ఈ వేడుకల ఉద్దేశ్యం.కానీ ప్రభుత్వాలు ఈ సామర్థ్యాన్ని గుర్తించకుండా, వివక్షతతో వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల కోసం ప్రకటించిన పథకాలను సంపూర్ణంగా అమలు చేయాలని, వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా నాయకులు మొగదాటి ప్రమోద్, దిర్శిణం శంకర్, మూర్తి, సీమ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనేమోని శ్రీనివాస్



**తెలుగు వెలుగు (పరిగి)డిసెంబర్ 3**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి రెండు సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలలో విశేష ఆదరణ పొందిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ సందర్భాల్లో విమర్శలకు ప్రశంసలను కూడా పొందారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపు రాష్ట్ర ప్రభుత్వం పట్ల ప్రజల అభిమానానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ నాయకులు గనేమోని శ్రీనివాస్ అన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులను గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో సర్పంచ్ లను ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా సర్పంచ్ గా పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేస్తున్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పరిగి అభివృద్ధి కి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.గ్రామాలలో పట్టణాలలో సంక్షేమ పథకాలతో ప్రభుత్వం సమాంతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజల మన్నన పొందుతున్నారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో ఏది ఏమైనా గెలుపు కాంగ్రెస్ పార్టీకి చెందినది అని అన్నారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసింది. రాష్ట్రంలో ప్రజా పాలన అమలు అవుతూ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ పట్ల అభిమానాన్ని చూపుతున్నారని వ్యాఖ్యానించారు.

# త్యాగాలు బీసీలై బోగాలు అగ్రకులాలదా

కాసోజు శ్రీకాంతాచారి 16వ వర్ధంతికి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఈ రోజు బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్‌వైస్ చైర్మన్ ఎస్ దుర్గయ్య గౌడ్, కన్వీనర్లు భైరు శేఖర్ గంగాపుత్ర, అంబాల నారాయణ గౌడ్, యెలికట్టే విజయ్ కుమార్ గౌడ్ ,బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోయ గోపి..



### ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

నల్లగొండ జిల్లాలో కైలాస నేత ,యాదగిరి యాదవ్ లపై కోమటిరెడ్డి బ్రదర్స్ చేసిన దౌర్జన్యాలపై కోటిన్నర మందితో పారుతున్న మూసి లోవారుమనిగి పాప ప్రక్షాళనం చేసుకోవాలని డిమాండ్ చేశారు 46 వ జీవో తెచ్చి స్థానిక సంస్థలకు బీసీలను దూరం చేసిన కాంగ్రెస్ ,పార్లమెంటులో బిల్లు పెట్టకుండా తొమ్మిదో షెడ్యూల్లో చేర్చకుండా వివక్ష చూపిస్తున్న బిజెపి,పామ్ హౌస్ కే పరిమితమైన కేసీఆర్ లను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని వారు పిలుపునిచ్చారు జనరల్ స్థానాల్లో అగ్రకులాలను ఓడించి బీసీలు కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు..

అధికార దాహం కోసం బీసీలను నయవంచన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వారోత్సవాలు జరిపే నైతికత లేదని వారు పేర్కొన్నారు తక్షణమే పార్లమెంట్ లో బీసీ బిల్లు ను ప్రవేశపెట్టి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్ని పార్టీలకు పిలుపునిచ్చారు సామాజిక న్యాయం కోసం,బీసీల రాజ్యాధికారం కై శ్రీకాంతచారి ఆత్మబలిదానం చేస్తే నేడు బీసీ ప్రజా ప్రజాప్రతినిధులు అధికార దాహంతో పదవులను కాపాడుకునే కుటిల నీతిని తక్షణమే చిత్తశుద్ధి ఉంటే పదలకు రాజీనామా చేసి బీసీ ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు

%ఈ కార్యక్రమంలో మధుసుదనాచారి ,నాగభూషణం ,దామోదర్ గౌడ్, గడ్డమీద విజయ్ కుమార్ గౌడ్ ,ప్రమీల,హర్షవర్ధన్ , సచిన్ ,తదితరులు పాల్గొన్నారు

# దాతల సహకారం మరువలేనిది

**తెలుగు వెలుగు దోమ/డిసెంబర్ 3**

దోమ మండలం కస్తూరీభా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ శైలజ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పాఠశాలకు దాతలు ఆర్యన్ రాజ్ పుట్,దీపన్ భూపతి సామాజిక సేవకురాలు అయిన అనిత,నిఖిత ప్రోత్సహంతో సుమారు రూ.80 వేలు విలువ గల వాలిబాల్, సెటిల్ కోర్టు పోల్స్, స్పోర్ట్స్ మెటీరియల్, స్టడీ మెటీరియల్,స్టేషనరీను అందజేయడం జరిగింది.విద్యార్థులు బాగా చదివి మంచి స్థాయి లో ఉండాలని తెలియజేశారు. క్రీడలు విద్యార్థులు శారీరకంగా, మానసికంగా,ఎదగడం తో పాటు క్రమశిక్షణ కు దోహదం చేస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ గ్యామా,నాయబ్ తహసీల్దార్ నర్సింలు, ఎంఈఓ వెంకట్, దోమ ఎస్ఐ వసంత్ కుమార్ జాదవ్,గండిపేట యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భవిత సెంటర్లలో ప్రత్యేక ఆటల పోటీలు

**దోమ మండల ఎంఈఓ వెంకట్**



**తెలుగు వెలుగు డిసెంబర్ 3**

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దోమ మండల కేంద్రంలోని భవితా సెంటర్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగింది.అదేవిధంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో MPDO గ్యామ,MEO వెంకట్ సామాజిక సేవకురాలు అనిత, నికిత,గండిపేట ప్రధానోపాధ్యాయులు రాములు పాల్గొనడం జరిగింది. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి,ఉపాధ్యాయులు రాధిక, గోపాల్ ,సాయికుమార్, శ్రీను పాల్గొనారు.ఈకార్యక్రమం స్పెషల్ ఎడ్యుకేటర్స్ అంజిలయ్య,వెంకట్ దాస్, IERP గోవర్ధన్ ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక సేవకురాలు అనిత భవిత కేంద్రానికి కావలసిన సామాగ్రిని అందిస్తానని తెలియజేయడం జరిగింది.

# బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరిన మహిళలు

- 9వ వార్డు మాజీ కౌన్సిలర్ షబ్బీనూర్ రియాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలు



**తెలుగు వెలుగు (పరిగి)డిసెంబర్ 3**

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలు.పరిగి మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో మాజీ కౌన్సిలర్ షబ్బీనూర్ రియాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలు.వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ ,లాల్ కృష్ణ ప్రసాద్, నాయకులు ఘనేముని శ్రీనివాస్, పాలదీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీమా చేసుకోవడం వల్ల ధీమాగా ఉండవచ్చు

**ఉదండ్ర సుభాన్ కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అండ**

**తెలుగు వెలుగు పరిగి/డిసెంబర్ 3**



పరిగి మండలం నస్కల్ గ్రామంకు చెందిన ఉదండ్ర సుభాన్ అస్యూడ్ ఇన్కమ్ ప్లాన్ క్రింద రూ.32,705తో 27-05-2024న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు.పాలసీ తీసుకున్న కేవలం 8 నెలల్లోనే అనగా 26-01-2025 న,పంట పొలం వద్ద పని చేస్తుండగా కరెంట్ షాక్ తగిలి బావిలో పడటం వల్ల ఆయన మరణించారు.ఈ సంఘటన అనంతరం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పరిగి బ్రాంచ్ అధికారులు కుటుంబానికి ఆర్థిక అండగా నిలిచారు. బ్రాంచ్ మేనేజర్ సురేష్ ,ఏజీఎం శ్రీనివాస్,డీజీఎం నరేందర్, ఏబీడీఎం చెన్నారెడ్డి,డి.ఓ అంజలి,ఏజెంట్లు ఉదండ్ర భాగ్యమ్మ, డివో కవిత, ఏజెంట్ శశికళ, కంపెనీ ప్రతి నిధులు కలిసి నామినీ అయిన ఉదండ్ర రామదేవికి మొత్తం రూ.10,93,500 క్లెయిమ్ చెక్కును అందజేశారు.అదనంగా పాలసీ ప్రయోజనాల ప్రకారం ప్రతి నెల రూ.4,500 పెన్షన్ కూడా మంజూరు చేయబడింది.ఈ పెన్షన్ మొత్తం 14 సంవత్సరాలు 5 నెలలు పాటు కుటుంబానికి అందజేయబడుతుంది.

ఈకార్యక్రమంలో నస్కల్ గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొని ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనుకోని ప్రమాదాల్లో కుటుంబానికి ఆర్థిక భరోసా ఇన్సూరెన్స్ మాత్రమేనని వారు పేర్కొన్నారు.భీమా చేసుకోవడం వలన ధీమా గా ఉండవచ్చు నని డీజీఎం నరేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నస్కల్ గ్రామ పెద్దలు డి.అశోక్,ఎం. ఆనందం,ఎం.శ్రీధర్,మేడిద రాజేందర్, కాసుల శ్రీనివాస్,కాసుల ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# చౌడపూర్ లో బిఆర్ఎస్ పార్టీకి షాక్

**తెలుగు వెలుగు చౌడాపూర్ డిసెంబర్ 3**



కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై చౌడపూర్ లోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుధవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికిన రామ్మోహన్ రెడ్డి.

## విశ్వనాథ్ చెస్ అకాడమీ విద్యార్థి ఈగ లిఖిత్ చైతన్యకి అంతర్జాతీయ ఫిడే రేటింగ్.



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 3**

నవంబర్ చివరి వారం విజయవాడలో జరిగిన బిలో 1800 అంతర్జాతీయ రేటింగ్ చెస్ టోర్నమెంట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను ఇటీవల అంతర్జాతీయ ఫిడే చెస్ ఆర్గనైజేషన్ విడుదల చేసినటువంటి రేటింగ్ లిస్టులో కరీంనగర్ లోని విశ్వనాథ్ చెస్ అకాడమీకి చెందిన విద్యార్థి 11 ఏళ్ల ఈగ లిఖిత్ చైతన్య 1503 అంతర్జాతీయ చెస్ రేటింగ్ ను సాధించాడని విశ్వనాథ్ చెస్ అకాడమీ డైరెక్టర్ , చీఫ్ కోచ్ ఏ.విశ్వనాథ్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

లిఖిత్ చైతన్య ప్రస్తుతం స్థానిక సాయి మానేర్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్నాడు. అంతర్జాతీయ చెస్ రేటింగ్ క్రీడాకారులతో తలపడి వారి పైన విజయం సాధించినందుకు గాను అంతర్జాతీయ చెస్ సంస్థ ఫిడే ఈ రేటింగ్ ను డిక్లేర్ చేయడం జరిగింది. లిఖిత్ చైతన్య రేటింగ్ సాధించడం పట్ల కరీంనగర్ జిల్లా చదరంగ సమాఖ్య బాధ్యులు అంతగిరి రాజేంద్రప్రసాద్, సీనియర్ కోచ్ కొప్పర్తి శివయ్య, తల్లిదండ్రులు ఈగ మల్లేశం - మానస, మారుతి, సంధ్య, రామన్, తిరుపతి, ముక్క సౌజన్య గుర్రం కీర్తి, తిరుపతచారి సీనియర్ క్రీడాకారులు, తోటి క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.

## భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ దత్త జయంతి వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 3**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం వ్యవస్థాపకులు మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ మాట్లాడుతూ దత్త జయంతి సందర్భంగా తేదీ 04 - 12-2025 గురువారం రోజున ఉదయం 9 గంటలకు శ్రీ దత్త జయంతి ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు విజయ భార్గవ శర్మ చే నిర్వహించబడును.

ఈ ఉత్సవాల్లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన గానుగాపూర్ నుండి తీసుకువచ్చిన దత్త పాదుకలను ఆలయంలో ఊరేగించి శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి ఆలయ ఆవరణలోని మేడి వృక్షం వద్ద వేడుకలను నిర్వహించబడును,

కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి సహిత శ్రీ భక్తాంజనేయ స్వామి మరియు శ్రీ దత్తాత్రేయ స్వామి కృపకు పాత్రులై తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తాంజనేయ స్వామి దత్తాత్రేయ స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ చైర్మన్ ముద్దుల రవీందర్ పేర్కొన్నారు

## జమ్మికుంట పట్టణంలో జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 3**

జమ్మికుంట దివ్యాంగుల సంఘం లో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం డిసెంబర్ 3 ప్రపంచ దివ్యంగుల దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షులు శనిగారపురమేష్ మాట్లాడుతూ దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని అదేవిధంగా వైకల్యం 40 శాతం ఉన్న వారికి స్కూటీ, బ్యాటరీ సైకిల్ ఇవ్వాలని ,6000 పెన్షన్ మరియు బ్యాక్ లాగ్ పోస్ట్ మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కోశాధికారి ముత్యాల రంగయ్య మండల లోని దివ్యాంగులు వనపర్తి సాంబయ్య పొన్నాల రాజయ్య బండి రవి మార్త కొమరయ్య లక్ష్మీనారాయణ మాచర్ల రమేష్ పేరుకు భాస్కర్ కావిడ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బీసీలను అరెస్టు చేయడం పిరికిపంద చర్య




**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్**

హుస్నాబాద్ కు వస్తున్నాడని ముందస్తు అరెస్టు చేయడం జరిగినది మేము ఏమీ పిలుపు ఇవ్వలేదు బీసీ సంఘాలు అడ్డుకుంటామని అయినా అరెస్టు చేయడం ఇది కరెక్ట్ పద్ధతి కాదని గత ప్రభుత్వంలో కేసీఆర్ అరెస్టు చేస్తే ఇప్పుడున్నటువంటి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గుగోలు పెట్టడం మర్చిపోయారా అప్పుడు అరెస్టుకు నిరసనగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు కాంగ్రెస్కు నాయకులు మరి ఈరోజు బీసీ నాయకులు ఎటువంటి కార్యక్రమాలు చేపడతామని ముందస్తు అరెస్ట్ చేశారు ఎందుకు అని బీసీ సంఘాలు నిలదీస్తున్నారు ఈ ప్రభుత్వాన్ని మీకు ఒక న్యాయమా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీలకు ఒక న్యాయమా బీసీలను మోసం చేసిండు 42 శాతం రిజర్వేసి ఇస్తామని ఇవ్వలేదని భయం పుట్టుకుంది కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నాళ్లు ఇంకెన్నాళ్లు అక్రమ అరెస్టులు కామారెడ్డి సభలో అన్న ప్రకారం 42 శాతం ఇవ్వలేదు పాత లెక్కల ప్రకారం 22 శాతం ఎలక్షన్లకు పోతామని చెప్పి ఈరోజు 17% కూడా ఇవ్వనటువంటి ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డి పడుతుందని బీసీ సంఘాల తరపున హెచ్చరిస్తున్నాం ఆది మల్లేశం పటేల్

## మహిళల రక్షణ, భద్రత కోసం మఫ్టి లో షి టీమ్స్ నిఘా..

- సోషల్ మీడియా మద్యమాల పట్ల జాగ్రత్తగా ఉండాలి
- పోలీస్ అంబర్ కిషోర్ ఝా




**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 03:**

మహిళలు, యువతుల రక్షణ కోసమే షీటీం ఉందని, మహిళల రక్షణ, భద్రత పోలీసు బాధ్యత లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో షీ టీమ్స్
స్కూల్, కళాశాలలు, ఆఫీస్ లు ముగిసే సమయానికి స్కూల్స్, కళాశాల, బస్టాండ్ ప్రధాన కూడళ్ళ వద్ద ఎక్కువగా బాలికలు, మహిళలు ప్రయాణాలు చేసే సమయంలో వారిని ఏవైనా ఇబ్బందులు పెడుతున్నారా అని క్షేత్ర స్థాయిలో ప్రజల మధ్య సాధారణ జనాల వలె మఫ్టీ లో ఉంటూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మహిళల రక్షణ కోసమే షీటీం పని చేస్తుందని, కమిషనరేట్ పరిధిలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో కేసు, గుడచ్, బ్యాడ్ టచ్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమస్య వచ్చినప్పుడు 100కు డయల్ చేస్తే తక్షణమే స్పందిస్తామన్నారు. టీ సేఫ్ యాప్, మహిళల భద్రత, రక్షణ చర్యలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్య పరుస్తున్నామని వివరించారు. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, లేదా ఆన్లైన్ క్యూఆర్ కోడ్, వాట్సాప్ ద్వారా కూడా స్వీకరిస్తామన్నారు. ఎవరైనా వేధింపులు, అసభ్య ప్రవర్తన, మాట్లాడడం వంటి సమస్యలు ఎదురైతే వెంటనే ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. బాలికలు, మహిళలు ఎక్కడ ఉన్నా భద్రతగా ఉండటం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత. పోలీసు శాఖ మీకు అండగా ఉంటుంది. మీ భద్రత కోసం 24 గంటలు సిద్ధంగా ఉన్నాం, తప్పు చేస్తున్న వారి మీద చర్య తీసుకోవడానికి మీ సమాచారమే వారిపై చట్ట పరమైన చర్యలకు ఆధారం అన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ సూచించారు.

## డిజిటల్ ప్రపంచంలో ప్రతి విద్యార్థి సైబర్ సారధి కావాలి

- ఎస్ఐ రమేష్, అనూష



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 03:**

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో 6 వారాల రాష్ట్రవ్యాప్త సైబర్ భద్రత ప్రచార కార్యక్రమంలో భాగంగా మొదటి వారంలోని సైబర్ సారథి తీమ్ లోని 1. 1930 హెల్ప్లైన్, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్, తక్షణమే ఫిర్యాదు చేస్తే (పి.ఓ.హెచ్) (ప్రొసీడింగ్స్ ఆన్ హోల్డ్) అమలు అవుతుందని, ప్రతిరోజూ ఎన్ని కాల్స్ అందుతున్నాయని, ప్రతిరోజూ ఎంత మొత్తంలో డబ్బు నష్టం జరుగుతోందన్నారు. ఏఐ చాట్బాట్ / ఏఐ ఏజెంట్ను ఉపయోగించడం ద్వారా రిపోర్టింగ్ సమయాన్ని ఎంత తగ్గించగలం అనే అంశాల పై విద్యార్థుల్లో సైబర్ అవగాహన పెంపునకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ ఐ రమేష్ కృష్ణ వేణి వికాస్ జూనియర్ కళాశాల, ఎస్ఐ అనూష బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల శారదా నగర్, ఇండో అమెరికాన్ స్కూల్ లలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు సైబర్ నేరాలు, భద్రతా చట్టాలు, డిజిటల్ హైజీన్పై అవగాహన కల్పించేందుకు సైబర్ సారథి పేరుతో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ అనూష, విద్యార్థులతో మాట్లాడుతూ... సైబర్ నేరాల నివారణకు ఉపయోగపడే తాజా సాంకేతిక పద్ధతులు, ఏఐ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) వినియోగం గురించి, ఆన్లైన్ ఫ్రాడ్స్, ఫైనాన్షియల్ స్కామ్లు, ఫోన్/యాప్ ద్వారా మోసాలు జరిగినప్పుడు వెంటనే 1930 నంబర్కు కాల్ చేయాలని, ఇది దేశవ్యాప్తంగా పనిచేసే అత్యవసర హెల్ప్లైన్ అని విద్యార్థులకు తెలియజేశారు. ఏదైనా సందర్భంలో సైబర్ నేరగాళ్ళ చేతిలో బాధితులు మోసపోయినప్పుడు గోల్డెన్ అవర్లో ఇచ్చే కంప్లైంట్ వల్ల డబ్బులు ట్రాక్ చేసి నిలిపివేయడం చాలా వేగంగా సాధ్యమవుతుందని, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్' ప్రాముఖ్యత గురించి సైబర్ మోసాలు జరిగిన వెంటనే మొదటి ఒక గంట సమయం అత్యంత కీలకం అని తక్షణం కంప్లైంట్ ఇవ్వడం వల్ల లాస్ రికవరీ అవడానికి అవకాశం ఎక్కువ అని అవగాహన కల్పించారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 కాల్ చేయడమే కాకుండా cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఏఐ & చాట్బాట్ ద్వారా సైబర్ భద్రత గురించి వివరిస్తూ ప్రస్తుత తరానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, చాట్బాట్స్ ఎలా సహాయపడతాయో ప్రత్యేకంగా వివరించారు. సోషల్ మీడియా సేఫ్టీ, డేటా ప్రైవసీ, పాస్వర్డ్ మేనేజ్మెంట్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సైబర్ వారియర్ సిబ్బంది, బ్లూ క్లోట్స్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్, టీచర్స్, పాల్గొన్నారు.

## జర్నలిస్టుల డిమాండ్లు పరిష్కరించపోతే ఆందోళనలు తప్పవు..!

- టీయూడబ్ల్యూజే పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు ఎం.వంశీ






**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 03:**

జర్నలిస్టుల డిమాండ్లు పరిష్కరించపోతే ఆందోళనలు తప్పవని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) అనుబంధ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు ఎం.వంశీ అన్నారు. జర్నలిస్టులు తమ హక్కుల సాధనకై బుధవారం హైదరాబాద్ లోని సమాచార, పౌర సంబంధాల కార్యాలయం ముందు టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నాలో వేలాది మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. జిల్లా శాఖ నుంచి కూడా జర్నలిస్టులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యల పరిష్కారించకుండా నాడు పదేళ్ల కాలం టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, నేడు రెండేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులతోపాటు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల కోసం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తే, ఇప్పటికి సానుకూలంగా స్పందించకపోవడంతోనే మహాధర్నా నిర్వహించాల్సి వచ్చిందన్నారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, జర్నలిస్టులకు హెల్త్ కార్డులను మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ నాయకులు పాలకుర్తి విజయ్ కుమార్ తోపాటు యూనియన్ జిల్లా నాయకులు పి.శ్యామ్ సుందర్, జక్కం సత్యనారాయణ, గోలి సమ్మిరెడ్డి, కే.ఎస్.వాసు, సురభి శ్రీధర్, మనోహర్ రెడ్డి, బైరం సతీష్, రాజ్ కుమార్, డబ్బేట శంకర్, సుధీర్ బాబు, మామిడి సత్యనారాయణ, కృష్ణ, మెండ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాలిస్తే పర్యావరణానికి ముప్పు

- వ్యవసాయ సంచాకులు పుణ్యవతి



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 3**

వరి కొయ్యలను కాలిస్తే పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు పుణ్యవతి అన్నారు. ఈ సందర్భంగా వారు మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలోని రామంతపూర్ గ్రామంలో కొన్ని వరి పొలాలను సందర్శించడం జరిగింది. వరి కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలు వరి కొయ్యలను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతుందన్నారు విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుందని చెప్పారు. పంటలకు అవసరమయ్యే పోషకాలు దెబ్బతింటాయని, మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోయి పొలాలలో ఉండే అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉందని దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతిని దిగుబడులు తగ్గుతాయని అన్నారు. వరి కొయ్యల కొయ్యలు నేలలో కలియ దుండడం వల్ల సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు ఐదు నుండి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్పరస్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలు అందుబాటులోకి వస్తాయని, ఫలితంగా డిఏపీ వాడకం సగం వరకు తగ్గుతుందని ఎకరాకు దాదాపు టన్ను ఎరువు తయారవుతుందని మొక్కలకు రెండు శాతం నత్రజని నాలుగు శాతం ఫాస్పరస్ అదనంగా అందుతుందని, వీటితో పాటు జింక్, మ్యాంగనీస్ క్యాల్షియం లాంటి సూక్ష్మధాతువులు అంది పంటకు మేలు చేకూరుతాయి అన్నారు. అలాగే భూమి నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు, కొయ్య కాళ్లు భూమిలో కలియదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరుతాయని, పొలం దున్నే 10 రోజుల ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలని తర్వాత ఎకరాకు 50 కిలోల సింగిల్ సూపర్ పాస్పెట్ చల్లాలి. దీంతో భూమి దెబ్బ తినడం నుంచి తప్పించడం కాకుండా భూమిలో సేంద్రియ పదార్థాలు స్థాయిని పెంచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి ఏడీఏ పుణ్యవతి ఏవో కవిత గారు, ఏఈఓ రజిత, రైతులు రామస్వామి, నాగులు తదితరులు పాల్గొన్నారు

# ఖనిలో జర్నలిస్టుల ధర్నా

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 03:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ మహాధర్నాకు తరలివెతున్న జర్నలిస్ట్ లను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పాత్రికేయులు గోదావరిఖని చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఐజేయూ అనుబంధ టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాకు పిలుపునిచ్చింది. ఈ మేరకు జర్నలిస్ట్ లు మహాధర్నాకు తరలి వెళుతున్న సందర్భంలో పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా జర్నలిస్ట్ ల అరెస్ట్ ను నిరసిస్తూ ఖని చౌరస్తాలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు కోళ్ల లక్ష్మణ్, సభ్యులు మాధవ రావు,






దయానంద్ గాంధీ, శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పోరాటాలకు సిద్ధమైన జర్నలిస్టులను అడ్డుకోవడం సరైంది కాదని అన్నారు. జర్నలిస్టులకు పెండింగ్ లో ఉన్న ఇళ్ల స్థలాలను ఇవ్వాలని, అక్రిడేషన్ కార్డ్ లు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గోదావరిఖని ప్రెస్ క్లబ్ కోశాధికారి గడ్డం శ్యామ్, సభ్యులు తిరుపతి రెడ్డి, శేఖర్, రంగు తిరుపతి, కంది నాగరాజు, రాందేని సదానందం, మామిడి అశోక్, బోల్లం మధుబాబు, శ్యామ్, కాసేట్టి శివ,పెనుగొండ సతీష్, విజయ్, జియో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవుళ్ళ పై ముఖ్యమంత్రి వ్యంగ్యంగా మాట్లాడం సిగ్గుచేటు

**– రాష్ట్ర బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



హిందూ దేవుళ్ళపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా మాట్లాడడం సిగ్గుచేటని ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని రాష్ట్ర బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కపట నాటకాలను మరోసారి తేట తెల్లం చేస్తూ ముఖ్యమంత్రి మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమని, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ళపై ప్రమాణం చేసి మాట తప్పడని ఎద్దేవా చేశారు. దేవతల పట్ల మాట్లాడినందుకు కర్మ ఫలితం అనుభవించక తప్పదని హితవు పలికారు. భేషరతుగా హిందువులకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వాసం మల్లేశం యాదవ్, కటకం శ్రీనివాస్, నర్సయ్య, నేరెళ్ల సాయికుమార్, రేగుల శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయం వద్ద మార్మోగిన అయ్యప్ప శరణు ఘోష.. రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మహా దివ్య పడిపూజ


**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్, డిసెంబర్ 3:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం మహా దివ్య పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోరెడ్డి రవీందర్ రెడ్డి 18వ పడి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మోతే తిరుపతి గురుస్వామి, కే వెంకట్రావు, కన్నన్ దురై రాజ్ గురు స్వాముల ఆధ్వర్యంలో పేద పండితులు అవధారుల భాస్కర్ శర్మ, కాట్రపల్లి శ్రీకాంత్ శర్మల మంత్రోచ్చారణల మధ్య సాగిన ఈ పడి పూజ వేడుకల్లో హుజురాబాద్ పట్టణం, వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి అయ్యప్ప మాల ధరించిన సుమారు 300 మంది స్వాములు, 200 మంది నానుస్వాములు పాల్గొన్నారు. సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించగా ఆవరణమంతా అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మ్రోగింది. పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులతో పాటు జమ్మికుంటకు





చెందిన గురుస్వామి జయేందర్ స్వామి ఆధ్వర్యంలో జమ్మికుంట చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని ఆరాధించారు. ప్రముఖ గాయకులు వడ్లకొండ అనిల్ కుమార్, హుజురాబాద్ శివరామకృష్ణ, కొత్తపల్లి రామానంద భజన మండలిల ఆధ్వర్యంలో భజన%–%కీర్తనలు నిర్వహించగా ఆ ప్రాంతమంతా భక్తి వాతావరణం నెలకొంది. రవీందర్ రెడ్డి పడి అంటించగా ఒక్కసారిగా స్వాములు లేచి స్వామియే శరణమయ్యప్ప అంటూ కొలిచారు. అనంతరం తీర్థప్రసాదాలు, అల్పాహారం అందజేషారు. ఈ కార్యక్రమం హుజురాబాద్ పట్టణంలోనీ కొత్తపల్లి గ్రామంలో మొట్టమొదటిసారిగా పెద్ద దివ్య మహా పడిపూజ నిర్వహించగా భక్తి పరవశ్యంలో గ్రామస్తులు మునిగిపోయారు.

# అయ్యప్ప మహా పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి ఐబి వద్ద జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజలో స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.
ఉదయం ప్రారంభమైన పూజా కార్యక్రమాలు వేదఘోషాలతో, సంప్రదాయ మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌహార్దాన్ని పెంపొందిస్తాయన్నారు. అనంతరం ఎమ్మెల్యేను నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డీజేఎఫ్(డబ్ల్యు) జిల్లా పరిపాలన అధికారి బండి ప్రకాష్ కు వినతి.

**– జిల్లా అధ్యక్షులు కన్నూరి రాజు**

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 3**

పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(వర్కింగ్) డీజేఎఫ్ (డబ్ల్యూ) జిల్లా అధ్యక్షులు కన్నూరి రాజు డిమాండ్ చేశారు. బుధవారం డీజేఎఫ్ (డబ్ల్యూ) ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా పరిపాలన అధికారి బండి ప్రకాష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో,చానలల్లో రిపోర్టర్లుగా



ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారన్నారు. అందులో చాలామంది పేదరికంతో ఉన్న కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని,కనీసం సొంత ఇల్లు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులతో జర్నలిస్టులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సొంత ఇల్లు లేని జర్నలిస్టులకు అద్దె చెల్లించడం భారంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని,ఇండ్ల స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస్,జాతీయ పిఆర్ఓ మామిడి స్వామి,మహిళా అధ్యక్షురాలు వోడ్నాల లత,ప్రధాన కార్యదర్శి కన్నూరి జేష్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్,బంధాల రాజశేఖర్,బడికెల కృష్ణ,వోడ్నాల తిరుపతి,రాజకుమార్,ప్రచార కార్యదర్శి మాదాసి శ్రావణ్ కుమార్,ఎం. లక్ష్మణ్,అసంపల్లి స్వామి,షకీల్,తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాంతాచారి 16వ వర్ధంతి వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

తెలంగాణ రాష్ట్ర సాధనకై ప్రాణ త్యాగం చేసిన తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి వేడుకలను బుధవారం వేములవాడ పట్టణ శ్రీరాజరాజేశ్వర కార్పెంటర్స్ సేవ్ సోసైటీ సంఘ భవనంలో విశ్వబ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బాగోజి ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం, నాయకులు దర్శనాల రాములు, రామలింగం, కంచర్ల రమేష్, దర్శనాల రాజు, వేములవాడ వీరాచారి, శ్రీరాముల రమేష్, సనుగుల రవిచారి, తడిగొప్పల భూమేష్ పాల్గొన్నారు.

# రేపు మెదక్ జిల్లా స్థాయి సైన్స్ పేర్ ,వైజ్ఞానిక ప్రదర్శన ను ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**– ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**తెలుగు వెలుగు ప్రతినిధి మెదక్ నర్సాపూర్**
ఏర్పాట్లను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేసిన అదన కలెక్టర్ నగేష్ గారు అనంతరం జిల్లా విద్యాధికారి
విజయ & మరియు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి పలు సూచనలు చేశారు.
డిసెంబర్ 4 నుండి 5 వ తేదీ వరకు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్ పైర్ అవార్డ్స్ ఎగ్జిబిషన్....
ఇప్పటి వరకే ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలల విద్యార్థులు మాత్రమే హాజరు కావలెను
(6 నుండి 10 వ తరగతి) అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపల్స్/SO లకు తెలియజేయునది రేపు స్థానిక వెస్లీ ఉన్నత పాఠశాల యందు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్ పైర్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి విజయ మరియు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.





జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రధాన అంశము: అభివృద్ధి చెందిన మరియు స్వయం సమృద్ధి భారతదేశం కొరకు శాస్త్ర సాంకేతిక రంగాలైన సైన్స్ ,టెక్నాలజీ, ఇంజనీరింగ్ & గణితం

**ఉప అంశాలు:**
1.సుస్థిర వ్యవసాయం
2.వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్స్ నకు ప్రత్యామ్నాయం
3. హరిత శక్తి (పునరుత్పాదక శక్తి),
4.అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు
5.వినోద భరితమైన గణిత నమూనాలు
6.ఆరోగ్యం మరియు పరిశుభ్రత
7.నీటి సంరక్షణ మరియు నిర్వహణ ...

పైన తెలిపిన ప్రధానాంశమునకు అనుగుణంగా ఏడు ఉప అంశాలలో విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో పాల్గొన వచ్చును.
టీచర్ ఎగ్జిబిట్స్ నందు నూతన ఆవిష్కరణలతో కూడిన భోదనా అభ్యాసనా సామాగ్రిని ప్రదర్శించవచ్చును.
B.Ed &. డి . ఈడి ట్రయినీ విద్యార్థులు కూడా నూతన ఆవిష్కరణలతో కూడిన భోదనా అభ్యాసనా సామాగ్రిని ప్రదర్శించవచ్చును.
వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా విద్యార్థులకు ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం అనే అంశం తో సెమినార్. కూడా నిర్వహించబడుతుంది. జూనియర్ విభాగం (6,7 & 8 వ తరగతులు) గాను మరియు సీనియర్ విభాగం గాను (9,10,వ తరగతులు) పరిగణిస్తారు
జిల్లా స్థాయి ఇన్స్ పైర్ ప్రదర్శన (2024-25) ను కూడా జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన తో పాటు నిర్వహించబడును. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు ఇప్పటివరకు సుమారు 400 ఎగ్జిబిట్స్, అదేవిధంగా గత సంవత్సరం జిల్లా లోని వివిధ పాఠశాలల 54 మంది ఇన్స్ పైర్ అవార్డ్ కు ఎంపికైన విద్యార్థులు వారి ప్రాజెక్టులను జిల్లా స్థాయి ఇన్స్పైర్ ప్రదర్శన లో పాల్గొనే విధంగా చూడగలరు
వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు గైడ్ టీచర్లకు తెలియజేయునది.. ఏమనగా ఒక ప్రాజెక్టుకు ఒక విద్యార్థి మాత్రమే హాజరు కావలెను 4 తేదీన ఉదయం 8 గంటల నుండి రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుంది ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గారి చేతుల మీదుగా వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించబడుతుందని జిల్లా విద్యాధికారి విజయ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తెలియజేశారు 5 తేదీన సాయంత్రం 4 గంటల నుండి విజేతలకు బహుమతులు అందజేయబడతాయని వైజ్ఞానిక ప్రదర్శనలో మొదటి స్థానం పొందిన వారు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు పాల్గొంటారని తెలియజేశారు. వీరితోపాటు వివిధ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు మరియు కన్వీనర్లు కో కన్వీనర్లు సభ్యులు ఉన్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**



గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు.
గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆర్ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. నామినేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. కేజీ టూ పీజీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో తరగతి గదిలో మాట్లాడారు మధ్యాహ్న భోజనం మెనూపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి, ఇంచార్జి ఎంపీడీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బోరంచలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బైండ్ల లక్ష్మయ్య

– గ్రామ అభివృద్దే తన లక్ష్యం బైండ్ల లక్ష్మయ్య



**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:** అందోలు నియోజకవర్గంలోని మానూర్ మండలం బోరంచ గ్రామానికి చెందిన యువ నాయకుడు బైండ్ల లక్ష్మయ్య బుధవారం సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా తన నామినేషన్ దాఖలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి పట్ల తనకున్న తపనతో ఎన్నికల్లో రంగంలోకి దిగుతున్నట్టు తెలిపారు. బోరంచ అభివృద్దే తమ ఏకైక ధ్యేయమని అన్నారు గ్రామానికి అవసరమైన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

గ్రామంలో ఐక్యత, పారదర్శకత, అన్ని వర్గాల సమగ్రాభివృద్ధి తమ ప్రాధాన్యాలేనన్నారు. యువత, పెద్దల సూచనలతో ముందుకు సాగుతూ బోరంచను అన్ని రంగాల్లో ముందంజలో నిలబెట్టే బాధ్యతను తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని లక్ష్మయ్య పేర్కొన్నారు.

రాబోయే ఎన్నికల్లో గ్రామ ప్రజలు తమ అమూల్య ఓటుతో ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు.

## ఈ నెల 26న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

– వేములవాడ మాతృశ్రీ హాస్పిటల్ లో ఏర్పాట్లు
– అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి
– లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ** రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో ఈ నెల 26న శుక్రవారం ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని మాతృశ్రీ హాస్పిటల్ లో శిబిరానికి సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నామని, సోమవారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**ఆపరేషన్ కొరకు తెచ్చుకునేవి ఉచిత భోజనం వసతి**

ఆపరేషన్ చేయించుకోవాలనుకునే వారు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు, రూ. 220 రక్తం పరీక్ష కోసం చెల్లించాలని, తినడానికి ఒక ప్లేట్, గ్లాస్, రెండు దుప్పట్లు వెంట తెచ్చుకోవాలని, ఉచిత భోజన వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు.

**ఉచితంగా ప్రయాణం,కంటి అద్దాలు,మందులు**

కంటి ఆపరేషన్ చేయించుకునే వారిని వేములవాడ నుంచి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా బస్సులో తీసుకువెళ్లి, మళ్లీ తీసుకురావడం జరుగుతుందని, ఆపరేషన్ చేసిన తర్వాత ఉచితంగా మందులు, కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

**సద్వినియోగం చేసుకోవాలి**

కంటి ఆపరేషన్ చేయించుకునే వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సంతోష్ కుమార్ కోరారు. కావలసిన పత్రాలు వెంట తీసుకొని రావాలని కోరారు

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

**– డాక్టర్ సంతోష్ కుమార్**
**90003 02223**
**– బచ్చు వంశీకృష్ణ**
**91776 81744**
**– డాక్టర్ కోయినేని ప్రవీణ్**
**97044 28009**

## అందోల్ విద్యార్థికి ఉచిత కంటి వైద్య పరిక్షలు



**తెలుగు వెలుగు అందోలు ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా అందోలు లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కాగా ఆరవ తరగతి చదువుతున్న మనీష్ అనే విద్యార్థికి కంటిచూపు సమస్య ఉండడంతో ఆ విద్యార్థికి చికిత్సలు నిర్వహించి అవసరమైన కంటి అద్దాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా తాలూకా లక్ష్మణ్ మాట్లాడుతూ ఎవరికి ఎలాంటి సమస్యలున్నా అంబేద్కర్ యువజన సంఘం తరఫున తాము ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 10 నుంచి రవాణా వాహనాల బంద్



రవాణా వాహనాలకు ఫిట్నెస్ చార్జీలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు నిరసనగా, సౌత్ ఇండియా మోటార్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ (SIMTA) దేశవ్యాప్త బంద్కు పిలుపునిచ్చింది. ఈనెల 10 నుంచి బంద్ పాటించాలని నిర్ణయించారు. 12 ఏళ్లు పైబడిన వాహన యజమానులు ఈబంద్లో పాల్గొంటారని, డిమాండ్ నెరవేరే వరకు ఇది కొనసాగుతుందని ఆలిండియా మోటార్ ట్రాన్స్పోర్ట్ కాంగ్రెస్ సౌత్ జోన్ ఉపాధ్యక్షుడు వైవీ ఈశ్వరరావు తెలిపారు.

## సీఎం పర్యటన సందర్భంగా దళిత బందు సాధన సమితి సభ్యులను ముందస్తు అరెస్ట్

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 3**







కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలో ముఖ్యమంత్రి హుస్నాబాద్ పర్యటన సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ దళితబందు సాధన సమితి సభ్యులు అయిన కోలుగూరి సురేష్ కోలుగూరి నరేష్ కోడెపాక రక్షిత్ అకినపల్లి ఆకాష్ లను అక్రమ అరెస్ట్ చేయడం జరిగింది నియోజకవర్గం లో దళితబందు గ్రౌండ్డింగ్ ప్రక్రియ యధావిధిగా కొనసాగుతుంది ప్రభుత్వం పై ఏలాంటి కార్యక్రమలు చేయడం లేదు అయిన ఈ విదంగా చీటికీ మాటికీ అరెస్ట్ చేయడం సరైన పద్దతి కాదు అని హెచ్చరుస్తున్నాం అరెస్ట్ లు ఇలాగే కొనసాగిస్తే రానున్న రోజుల్లో మళ్ళీ దళితులతో రోడడెక్కి ప్రభుత్వం పై పోరాటం మొదలుపెట్టడానికి కూడా వెనకడుగు వేయబోమని దళితబంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలుగూరి సురేష్ అన్నారు

## కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళా మండల అధ్యక్షురాలు భారతీయ జనతా పార్టీలో చేరిక...



హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల మహిళా అధ్యక్షురాలు గుడికందుల పావని గారు బిజెపి పార్టీలో చేరడం జరిగింది.

## దివ్యాంగులు తమ సమస్యలను పరిష్కరించాలి

– జిల్లా వికలాంగుల వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నే పోచయ్య




**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:** దివ్యాంగులు ఎదుర్కోంటున్న సమస్యలను వేంటనే పరిష్కారించాలని జిల్లా వికలాంగుల వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నే పోచయ్య అన్నారు. బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు సమస్యలను జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి లలితా కుమారి దృష్టికి ఆయన తీసుకెళ్లారు. ఇందుకు ఆమె స్పందిస్తూ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం దివ్యాంగులను పూలమాలలు శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తో పాటు జిల్లా నలుమూలల నుంచి వికలాంగులు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ను కలిసిన జగిత్యాల డిసిసి అధ్యక్షులు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గాజంగి నందయ్య (పొలాస నందన్న) బుధవారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నందయ్యను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## తల్లిపై పోటీకి దిగిన కూతురు ఇద్దరికీ ప్రధాన పార్టీల మద్దతు.

**తెలుగు వెలుగు ప్రతినిధి జగిత్యాల డిసెంబర్ 3**





తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో ఆసక్తికర సన్నివేశాలు చోటుచేసుకుంటున్నాయి. తిమ్మయ్య పల్లెలో సర్పంచ్ పదవికి తల్లీ,కూతురు ఎదురెదురుగా బరిలో దిగడంతో పోరు రసవత్తరంగా మారింది. బీసీ మహిళ రిజర్వేషన్ రావడంతో తల్లి గంగవ్వ, ఆమె కూతురు సుమలత ఇద్దరూ పోటీకి సై అన్నారు. ఎన్నికల్లో బంధుత్వాన్నీ కూడా పట్టించుకోవడం లేదు. వచ్చిన అవకాశాన్ని వదిలిపెట్టడం లేదు. పంచాయితీ ఎన్నికల్లో అన్నాతమ్ముళ్లు, బావామరుదులు. వేరు వేరు పార్టీల మద్దతులో తలపడటం ఇప్పటివరకు చూశాం. దీంతో పోరు రసవత్తరంగా మారింది. మరి తల్లి గెలుస్తుందా? కూతురు గెలుస్తుందా? అన్న చర్చ గ్రామస్థుల్లో నడుస్తోంది

## ప్రపంచ దివ్యాంగుల దినోత్స కార్యక్రమంలో పాల్గొన్న

– మండల విద్యాధికారి సీతారాం
– వెల్దుర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 3**

మెదక్ జిల్లావెల్దుర్తి మండలం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మండల విద్యాధికారి సీతారాం సమక్షంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులతో నిర్వహించడం జరిగింది. దివ్యాంగులను రాజకీయ సామాజిక ఆర్థిక సాంస్కృతికపరంగా దివ్యాంగులు ఎదుగుదలను ప్రోత్సహించేలా ఈ దినోత్సవం ప్రయత్నం చేస్తుంది. దివ్యాంగులకు సమాన అవకాశాలు హక్కులు కల్పించి వారందరినీ సమాజాభివృద్ధిలో భాగం చేయాలని లక్ష్యంతో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. ఇందులో భాగంగానే బుధవారం నాడు దివ్యాంగ విద్యార్థులకు ఆటల,పోటీలు నిర్వహించడం జరిగింది. బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ రాజు సార్, అసిస్టెంట్ స్టాటికల్ ఆఫీసర్ నవీన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాంబయ్య గారు పాల్గొన్నారు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యం. సృజన, ప్రాథమిక పాఠశాల కోట కింద ప్రధానోపాధ్యాయురాలు రేణుక మేడం గారు, ఐ. ఈ. ఆర్.పి.వరుణ్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## త్వరలో మరో 40,000 ఉద్యోగాల భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో రూ.262 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యంత్రి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ లో నిర్వహించిన ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో సీఎం మాట్లాడారు.

లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం.. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే బహుజన దండు కట్టారని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమం ఈ ప్రాంతం నుంచి ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తు చేశారు. కరీంనగర్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకే సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని అన్నారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60,000 ఉద్యోగాలు ఇచ్చామని, ప్రజాపాలన రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

ఆడబిడ్డలు యజమానులు అయ్యారు... కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎస్ఆర్ఎస్పీ ఎలా ఉందో? భారత రాష్ట్రసమితి కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని సీఎం సూచించారు. దేశంలో అత్యధికంగా వరిని పండించేది మన రాష్ట్రంలోనేనని గుర్తు చేశారు. వ్యవసాయం అంటే దండగ కాదని, పండగ అని చేసి చూపించింది తమ ప్రభుత్వమేనని అన్నారు. రాష్ట్రంలో రైతుల కోసం రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు పెట్టామని, తెలంగాణ రాష్ట్రంలో వందలాది బస్సులకు ఆడబిడ్డలు యజమానులు అయ్యారని అన్నారు. 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రూ.22,500 కోట్లు పేదల ఇళ్ల కోసం ఖర్చు చేస్తున్నాని తెలిరారు. సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యాయని అన్నారు. కానీ, హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరెల్లి ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదని తెలిపారు. గత పాలకుల మాదిరిగా హుస్నాబాద్ను నిర్లక్ష్యం చెయ్యమని, త్వరలో గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

వారినే సర్పంచ్లుగా గెలిపించుకోవాలి... స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచివారినే ఎన్నుకోవాలని సీఎం సూచించారు. గ్రామాల అభివృద్ధి కోసం పని చేసేవారినే సర్పంచ్లుగా గెలిపించుకోవాలని తెలిపారు.

## యేసుక్రీస్తు జన్మ పవిత్రమైనది



– టీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని, డిసెంబర్ 3:** యేసుక్రీస్తు జన్మ అత్యంత పవిత్రమైనదని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు. బుధవారం మంథని మండలం సిరిపురం గ్రామ సెనగోగు ప్రార్ధన మందిరంలో మంథని మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఎంఎంయూపీఎఫ్) ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సంతోషం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సహ పంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాంపెల్లి దాస్, జాన్ పాల్, ఎంఎంయుపిఎఫ్ అధ్యక్షులు కలువల సామెల్, ప్రధాన కార్యదర్శి సుందిళ్ల అబ్రహం, ఉపాధ్యక్షులు ఆరుమల్ల ఎలీషా, సహాయ కార్యదర్శి అక్కపాక జోసెఫ్, కోశాధికారి మంథని మార్కు, కార్యనిర్వాహక సభ్యులు దూడ మహేష్, అజ్మీరా దయరాజు, నిట్టూరి సత్మూర్తి, బడికెల సాత్విక్, కన్నూరి కృపావరం, వడ్ల దేవిడ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్న అభ్యర్థులు

**తెలంగాణలో సంక్రాంతికి ముందే సందడి**
**నువ్వా,నేనా అంటూ సమరంలో సై అంటున్న సర్పంచులు**
**పట్టుబిగిస్తున్న వార్డు మెంబర్లు**
**ఓటర్ల కోసం పాకులాడుతున్న పార్టీలు**
**విభిన్న హస్తాలతో ఓటర్లు ఆకర్షించే ప్రయత్నం చేస్తున్న కార్యకర్తలు**

**కొత్తగూడెం డిసెంబర్ 3 తెలుగు వెలుగు**




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన పంచాయతీరాజ్ ఎన్నికలు అభ్యర్థులకు అంతులేని ఉరాటనను సంక్రాంతి బరి కంటే ముందే ఉత్సాహాన్నిస్తుందని పలువురు పలు రకాలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు,

అశ్వరావుపేట నియోజకవర్గం అధికార ప్రజాప్రతినిధి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కాంగ్రెస్ ప్రోత్బలంతో గుర్తులు కూడా నిర్ణయం కాకముందే వినూత్న ప్రచార ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు టిఆర్ఎస్ సాధికారంతో స్థానిక (పంచాయతీ) ఎన్నికల్లో విజయం తామాదేనంటూ అశ్వరావుపేట నియోజకవర్గంలో భారీ బహిరంగ చర్చలు తో సమ ఉజ్జిగానే నిర్ణీత కార్యక్రమాలు సంపూర్ణంగా జరుగుతున్నాయి,

దమ్మపేట మండల వ్యాప్తంగా మాత్రం సంక్రాంతి కంటే ముందే పందెం కోళ్ల రసబత్తర కసరత్తు మొదలైందని పలువురు పందెం రాయుళ్లు మండల వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు,

దమ్మపేట మండలంలోని మేజర్ పంచాయతీలలో నామినేషన్ వేసిన వార్డు నెంబరు నుంచి సర్పంచ్ అభ్యర్థుల వరకు గుర్తులు ఖరారు కాకముందలే సమరంలో నువ్వా నేనా అంటూ వినూత్న ప్రచార ప్రయత్నాన్ని ఓటర్లను ఆకర్షించే రీతిలో ప్రచార కార్యక్రమాన్ని ముందస్తుగానే ప్రారంభించారు,

ఇంత పటిష్టంగా ప్రభుత్వం నియమాల ప్రకారం విధించిన ఎన్నికల కోడు ను సైతం లెక్కచేయకుండా ఇష్ట రాజ్యాంగ దమ్మపేట మండలంలోని మేజర్ పంచాయతీలో వ్యవహరిస్తున్న తీరులు నామినేషన్ మొదలైన ప్రారంభమైనా రోజు నుంచే ప్రజలను భయభ్రాంతులను చేస్తూ విస్తృత నిమగ్న చేష్టలకు చిర్రెత్తిపోయిన ప్రజలకు కూడా పంచాయతీ గ్రామాల్లో అనేకంగానే ఉన్నారు,

ఇదేమి ఖర్మరా బాబు అంటూ గుమ్మం దాటని కుటుంబాలు కూడా మండలంలో చాలా గానే ఉన్నాయి,

పంచాయతీ ఎన్నికల కోడును లెక్కచేయని నాయకత్వం తీరుపై సంబంధిత నామినేషన్ దాఖలు ఖరారు చేసిన అభ్యర్థిపై ప్రత్యుత్పాదన ఉన్నతాధికారుల దృష్ట ప్రలోభం ఉంటుందా...! లేదా...! అన్న విషయాలు పంచాయతీ గ్రామాల్లో సందిగ్ధంగానే ఉన్నాయి,

కొన్ని గ్రామపంచాయతీల్లో మద్యం ఏరులై పారుతున్న సందర్భాలు కూడా అనేకంగానే ఉన్నాయి, ధన బలంతో ఓటర్లను ఆకర్షింప చేసే ప్రయత్నాలు ముందస్తుగానే విస్తృత ప్రయత్నాలు చేయటం ఎన్నికల సంబంధిత ఉన్నతాధికారులు నోరు మెదపకపోవడం అశ్వరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా పంచాయతీ గ్రామా ప్రజల్లో చర్చలు కొనసాగుతున్నాయి.

## బిజెపి నుండి మంచన్ పల్లి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన దయ్యాల రమేష్



**తెలుగు వెలుగు పూడూరు/ డిసెంబర్ 3**

పూడూర్ మండలం మంచన్ పల్లి క్లస్టర్‌లో మంచన్ పల్లి గ్రామ పంచాయతీ నుండి దయ్యాల రమేష్ ,పోల్కంపల్లి సర్పంచ్ అభ్యర్థిగా మొగిలిగిద్యా జ్యోతి భీమయ్య బిజెపి అభ్యర్థిగా సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి పాల్గొన్నారు.గ్రామాభివృద్ధి, పారదర్శక పరిపాలన,ప్రజలతో నిత్య సంబంధం వంటి అంశాలను ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని ముందుకు వస్తున్న యువ నాయకుడు అభ్యర్థిత్వాన్ని బలపరచాలని గ్రామ ప్రజలందరూ ఏకగ్రీవంగా వీరికి తోడ్పాటు అందించాలని మారుతీ కిరణ్ బూనేటి ప్రజలకు తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి సీనియర్ నాయకులు బోయిని నర్సింహులు, శ్రీశైలం,పేట బాలయ్య,రజక అనిల్ ,గ్రామ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు సన్మానం

**సన్మానించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్,బోయిన్ పల్లి కార్పొరేటర్ నరసింహ యాదవ్**

**తెలుగు వెలుగు డిసెంబర్ 3**

అఖిల భారత యాదవ్ మహాసభ నేషనల్ సెక్రటరీ మహేందర్ యాదవ్ ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్. అల్పాహార విందు కార్యక్రమానికి వచ్చిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, బోయిన్ పల్లి కార్పొరేటర్ నరసింహ యాదవ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ లతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల సమస్యలు పరిష్కారానికి నోచుకొనేలా అసెంబ్లీలో చర్చించాలని కోరారు.యాదవ్, బీసీ యువత ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లోకి రావాలని కోరారు. అనంతరం కరీంనగర్ జిల్లా యాదవ్, బీసీ సంఘాల నాయకులు పాల్గొని నవీన్ యాదవ్ కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ మహా సభ రాష్ట్ర కార్యదర్శి దొంతి బోయిన శ్రీనివాస్ యాదవ్,బీసీ నాయకులు అందెల కుమార్ యాదవ్, యాదవ్, బీసీ సంఘాల నాయకులు, మహేందర్ యాదవ గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

**క్యాతన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా సిపిఎం పార్టీ అభ్యర్థి నామినేషన్ వేసిన పి.శివకుమార్**

**నారాయణపేట జిల్లా డిసెంబర్ 04, తెలుగు వెలుగు**



రెండో విడత పంచాయితీ ఎన్నికల్లో భాగంగా దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామ సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పిల్లి శివకుమార్ మంగళవారం నామినేషన్ చివరి రోజు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. గత 25 సంవత్సరాల నుండి ప్రజా జీవితంలో ప్రజా సమస్యల పైన గ్రామ



సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తున్న ప్లీజ్ శివ కుమార్ కి గ్రామంలో ప్రజల ఆధారంగా ఉంది.రెండు దాపల్లో సర్పంచ్ ఎన్నికల్లో రెండవ పేజీలో నిలిచారు. గ్రామ నీటి సమస్య,కరెంటు సమస్య,కూలీల సమస్య, తదితర సమస్యల పైన నిరంతరం పోరాటం చేసే వ్యక్తిగా శివకుమార్ ఉన్నారు. గ్రామంలో చాలా సమస్యలు ఉన్నాయని,గ్రామ ప్రజలు ఆలోచించి ప్రజా జీవితంలో ఉన్న నాకు ఒకసారి సర్పంచ్ గా విజయాన్ని అందిస్తే గ్రామాన్ని జిల్లాలోనే ప్రథమంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ఐనాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన కె.రజిత



**ఒక్కో అడుగు అభివృద్ధి వైపు**

**తెలుగు వెలుగు (దోమ)డిసెంబర్ 3**

దోమ మండలం ఐనాపూర్ గ్రామ పంచాయతీ నుండి బరిలోకి సమాజ సేవకులు ఈడిగి ఆశన్న గౌడ్ కోడలు కే.రజిత బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.ఒక్క మహిళా శక్తిగా ముందుకు వచ్చి గ్రామ వాసుల కష్టాలను చూసి భరించలేక నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...నేను గెలిచాక ముందు తరాలకు అన్ని సమాకూర్చే విదంగా మరింతగా అభివృద్ధి చేసి ఇంతకు ముందు హామీలిచ్చి తీర్చలేని సమస్యలను తీర్చే దిశలో వెళ్తామ్మన్నారు.ఒక స్ఫూర్తి దాయకంగా గ్రామ పంచాయితీని తీర్చిదిద్దటమే తమ కర్తవ్యమన్నారు.

# నగర వ్యాప్తంగా రోడ్డు సేఫ్టీ డ్రైవ్ వేగవంతం

**నగర వ్యాప్తంగా 21,786 గుంతల పూడ్చివేత**



గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ట్రాఫిక్ జామ్ లు లేకుండా, నగర పౌరుల ప్రయాణం సజావుగా జరిగేలా చూసేందుకు ఉద్దేశించిన రోడ్డు సేఫ్టీ డ్రైవ్ ముమ్మరంగా సాగుతుంది. రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్‌లు, రోడ్ల మరమ్మత్తు పనులు, ప్యాచ్ వర్క్ పనులు, కవర్ రీప్లేస్‌మెంట్‌లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి. కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల మేరకు మేరకు జీహెచ్ఎంసీ మెయింటెన్స్ చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ క్షేత్ర స్థాయిలో డ్రైవ్ ను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.

డిసెంబర్ 3వ తేదీ నాటికి నగరంలో మొత్తం 23,058 గుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 21,786 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. ఇప్పటి వరకు 1,032 క్యాచ్ పిట్స్ రిపేర్‌లు, 495 కవర్ రీప్లేస్‌మెంట్‌లు, 13 సెంట్రల్ మీడియన్ మరమ్మతులు పూర్తి అయ్యాయి.

**జోన్ల వారీగా వివరాలు:**

ఎల్.బి.నగర్ జోన్‌లో 3,888 గుంతను, చార్మినార్ జోన్‌లో 2,885 ,ఖైరతాబాద్ జోన్‌లో 3,785, శేరిలింగంపల్లి జోన్‌లో 2,731 ,కూకట్‌పల్లి జోన్‌లో 3,258, సికింద్రాబాద్ జోన్‌లో 5,239 మొత్తం 21,786 గుంతలను పూడ్చడం జరిగింది.

# రేవంత్ పాలనలో నిరుద్యోగులకు న్యాయం

**చనగాని దయాకర్**
**టీపీసీసీ జెన్రల్ సెక్రటరీ**



రేవంత్ పాలనలో నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని అన్నారు శ్రీకాంతచారి తెలంగాణ తొలి అమరుడు స్ఫూర్తి తో నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన కోసం రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని తెలిపారు హుస్నాబాద్ లో 40 వేల ఉద్యోగాల భర్తీ సీఎం రేవంత్ రెడ్డి గారీ ప్రకటన పై హర్షం వ్యక్తం చేస్తున్నాం..తెలంగాణలో రాష్ట్రంలో నిరుద్యోగ నిర్మూలన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంద ని ప్రభుత్వ , ప్రవేట్ రంగాల్లో యువత ఉద్యోగ అవకాశాల కోసం ప్రభుత్వం క్రియేట్ చేస్తుంది..రానున్న రోజుల్లో తెలంగాణ బిడ్డలు విదేశాలకు కూడా వెళ్లే అవసరం లేకుండా, తెలంగాణ లోనే ప్రపంచ స్థాయి పారిశ్రామిక విప్లవం అభివృద్ధి జరుగుతుందని అన్నారు భారత్ ఫ్యూచర్ సిటీ తో ప్రధానంగా యువత భవిష్యత్ బంగారం కానుంది పది ఏళ్లు BRS పార్టీ చేయాలేని అద్భుత మైనా ఆలోచన తో రెండు ఏండ్ల లోనే సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారు ..నిరుద్యోగులకు ప్రజా పాలనలోనే న్యాయం జరుగుతుందని తెలిపారు

# ఐఏఎస్ రోనాల్డ్ రోస్‌కు హైకోర్టులో చుక్కెదురు



హైదరాబాద్: ఐఏఎస్ అధికారి రోనాల్డ్ రోస్‌ను తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై తెలంగాణ హైకోర్టు స్టే ఇచ్చింది. రోనాల్డ్ రోస్‌ను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తూ గతేడాది అక్టోబర్‌లో డీవోపీటీ ఉత్తర్వులు జారీ చేసింది. డీవోపీటీ ఉత్తర్వులను రోనాల్డ్ రోస్ క్యాట్‌లో సవాల్ చేయగా.. స్థానికత ఆధారంగా ఆయన్ను తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో సవాల్ చేసింది. దీంతో.. క్యాట్ ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# ప్రతి గ్రామంలో బీజేపీ కార్యకర్తలు సర్పంచ్,వార్డు సభ్యులుగా పోటీ చేయండి



**మారుతి కిరణ్ భూనేటి పరిగి నియోజకవర్గం ఇంచార్జ్**

**తెలుగు వెలుగు పరిగి)డిసెంబర్ 3**

ప్రతి గ్రామంలో బీజేపీ కార్యకర్తలు సర్పంచులు ,వార్డు సభ్యులుగా పోటీ చేయండి అంటూ బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ భూనేటి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఈరోజు,రేపు జరగబోయే నామినేషన్లకు ప్రతి గ్రామం నుండి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సర్పంచులు, వార్డ్ మెంబర్లకు నామినేషన్ వేయాలని కోరారు. ఎందుకంటే 2023 వ సంవత్సరంలో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో బిజెపి పార్టీ తరపున 16,751 ఓట్లు వచ్చాయని,ఆరు నెలల తరువాత వచ్చిన ఎంపీ ఎన్నికలలో 2000 మెజార్టీతో లీడ్ ఇచ్చామని అన్నారు.ఇంత లీడు రావడానికి కారణం ఏమిటంటే గ్రామ గ్రామాల్లో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలే దీనంతటికీ కారణమని అన్నారు. ఎందుకంటే మనకు ప్రజలలో ఆదరాభిమానం ఉన్నదని బిజెపి పార్టీకి ఓటు వేస్తారని తెలిపారు. ఇతర పార్టీ వాళ్లు బిజెపి నాయకులు వస్తే ఇబ్బంది అవుతుందనే పరిస్థితి ఉందని అన్నారు.కావున కచ్చితంగా మనము వార్డు మెంబర్ గా, సర్పంచ్ గా గెలుస్తామని దీమా వ్యక్తం చేశారు.కాబట్టి ధైర్యం చేసి మీరు ముందుకు వెళ్ళండి మీ వెన్నంటీ మేము ఉంటామని హామీ ఇచ్చారు.భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ధైర్యంగా ఉంటామని, బిజెపి కార్యకర్తలను గెలిపించు కుందామని అన్నారు.

తెలుగు-వెలుగు

గురువారం డిసెంబర్ 4 2025

# కోతులనడుమ లో మార్పు కోరుతూ సర్పంచ్ పదవికి ఎర్రోల్ల రాజబాబు

ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో పంచాయతీ ఎన్నికల సందర్భంగా, కోతులనడుమ లో సర్పంచ్ పదవికి యువకుడైన ఎర్రొల్ల రాజబాబు పోటీ చేస్తున్నారు, ఈయన గ్రామంలో మార్పు మరియు అభివృద్ధిని ఆశిస్తున్న ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఎర్రోల్ల రాజ బాబు 46 ఏళ్లు, ఈయన గ్రామంలోనే పుట్టి పెరిగారు మరియు విలేకరీగా, సామాజిక కార్యకర్తగా ,గ్రామానికి సేవలు అందిస్తున్నారు. ప్రధాన నినాదం: పారదర్శక పాలన, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి ఎర్రోల్ల రాజబాబు తన ఎన్నికల ప్రచారంలో ప్రధానంగా రెండు అంశాలపై దృష్టి సారించారు పారదర్శకత మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి.



గ్రామంలోని ప్రధాన సమస్య అయిన బిసి కాలనీలో (మినరల్ వాటర్) తాగునీటి కొరతను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. అలాగే, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం మరియు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి పారిశుద్ధ్య కార్యక్రమాలను పటిష్టం చేయడం.

గ్రామంలోని పాఠశాలల ప్రమాణాలను మెరుగుపరచడం మరియు నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి అవకాశాలను పెంచడం.

గ్రామంలోని అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయడం. మహిళా సంఘాలను బలోపేతం చేయడం ద్వారా మరియు వారికి ఆర్థికంగా తోడ్పాటు అందించడం ద్వారా మహిళా సాధికారతకు కృషి చేస్తానని ఎర్రోల్ల రాజబాబు హామీ ఇచ్చారు.ప్రజల మద్దతు మరియు స్పందన ఎర్రోల్ల రాజబాబు యొక్క నిరాడంబరమైన ప్రచారం మరియు నిర్దిష్ట ప్రణాళికలు గ్రామ ప్రజల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తున్నాయి. గ్రామంలోని పెద్దలు మరియు యువకులు కూడా ఈయనకు మద్దతు తెలుపుతున్నారు. "గతంలో మాకు చాలా హామీలు దక్కాయి, కానీ పనులు కాలేదు. ఎర్రోల్ల రాజ బాబు మాట్లాడే తీరు మరియు ఆయన యొక్క ప్రణాళికలు నిజాయితీగా అనిపిస్తున్నాయి,అని స్థానికుడు మందమల్లికార్జున్ అన్నారు.ఎర్రోళ్ల రాజ బాబు మాట్లాడుతూ, నేను సర్పంచ్‌గా ఎన్నికైతే, కేవలం అధికారిగా కాకుండా, ప్రజల సేవకుడిగా పనిచేస్తాను. గ్రామాభివృద్ధికి వచ్చే ప్రతి పైసాను పారదర్శకంగా ఉపయోగిస్తాను మరియు ప్రతి గ్రామీణుడికి సమాధానం చెప్పే బాధ్యత నాది అని అన్నారు.

కోతులనడుమ లో రానున్న ఎన్నికల ఫలితం ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే, వేచి చూడాలి. అయితే, ఏర్రొల్ల రాజబాబు ప్రచారం మరియు ఆయనకు లభిస్తున్న ఆదరణ బట్టి, ఈ సారి ఎన్నికలు ఆసక్తికరంగా మారనున్నాయి.

# మూడో విడత ఎన్నికల నామినేషన్ల రంగం సిద్ధం

**-ఏర్పాట్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి**

2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు - 2025 ప్రక్రియలో భాగంగా మూడో విడతగా జరిగే ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కె హైమావతి అన్నారు. సిద్దిపేట జిల్లాకోహెడ మండలంలోని సముద్రాల, బస్వాపూర్ క్లస్టర్ లో మూడవ విడత గ్రామపంచాయతీ నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు.



సముద్రాల క్లస్టర్ లో సముద్రాల, చెంచేల్ చెర్వు పల్లి, మైసంపల్లి గ్రామాలు బస్వాపూర్ క్లస్టర్ లో బస్వాపూర్, నాగసముద్రల, పోరెడ్డిపల్లి, బత్తులవానిపల్లి, ఆరెపల్లి గ్రామాల నామినేషన్ లు స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు.జిల్లాలో రెండు విడతల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి చేశాం. ఈ రోజు నుండి మూడవ విడతలో 9 మండలాలు అక్కన్న పెట, హుస్నాబాద్, కోహెడ, మద్దూరు, కొమురవెల్లి, చేర్యాల, దుల్మిట్ట, కొండపాక, కుకునూరు పల్లి మండలాల్లో 163 గ్రామపంచాయతీలకు, 1432 వార్డులకు, 48 క్లస్టర్ లలో డిసెంబర్ 3 నుండి 05 వ తేదీ వరకు మూడు రోజులపాటు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ ప్రక్రియ స్వీకరించాలని తెలిపారు. క్లస్టర్ లో అర్ ఓ, ఏఆర్ఓ లు ప్రతి అప్లికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాకే రిసీవ్డ్ స్లిప్ అందజేయాలని తెలిపారు. నామిని అభ్యర్థులు తాకిడి ఎక్కువ ఉన్నట్లయితే రెండు కౌంటర్ లు పెట్టి నామినేషన్లు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్లస్టర్ చుట్టూ 100 మీటర్ల దూరంలో మార్కింగ్ చేసి నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతించాలని చుట్టూ బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# దివ్యాంగులకు ఇండ్లు , పెన్షన్స్ వచ్చే విధంగా కృషి చేస్తా : మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం మల్కాజిగిరి నియోజకవర్గం, నేరేడుమెట్టు అంబేద్కర్ భావన్ లో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ హాజరై వారు మానవతా ఆసరా ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సహకారంతో 100 మంది దివ్యాంగులకు దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఎలావేళ అండగా ఉంటుంది అని గతంలో లక్ష మందికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించాను అని ఇప్పుడు దివ్యాంగులకు ఇండ్లు పెన్షన్స్ వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మానవతా అసరా ట్రస్ట్



డైరెక్టర్ సిలుముల క్రిష్ణ మాట్లాడుతూ పేదల కోసం దివ్యాంగుల కోసం, వృద్ధుల కోసం అండగా ఉంటుందని తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు వినయ్ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రతి ఒక్కరు ముందుకు వచ్చినందుకు వాళ్ళ సహాయక సహకారాలు అందించినందుకు ధన్యవాదములు



తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మానవతా ఆసరా ట్రస్ట్ కార్యదర్శి ఎం. దుర్గేష్ సహాయక కార్యదర్శి పి. విష్ణు, సభ్యులు బి. స్వామి సూరంపల్లి, అంజయ్య, అంబేద్కర్ భవన్ అధ్యక్షులు పి. శ్రీనివాస్, బి ఎస్ పి పార్టీ మల్కాజిగిరి ఇంచార్జ్ గౌతమ్ రాజ్, గంధం యల్లం, రైల్వే నర్సింహా, టి డి పి నాయకులు బత్తిని నర్సింహా గౌడ్, వి ఎచ్ పి ఎస్ మహిళ అధ్యక్షురాలు ఎన్. శాంతా బాయి, సీత, మహాలక్ష్మి ,శాంతి కుమారి, బి.లక్ష్మి ,తదితరులు

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించిన మానవత ఆసరా ట్రస్ట్

మల్కాజిగిరి నేరెడ్మేట్ అంబేద్కర్ భావన్లో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా మాజీ కేంద్ర మంత్రి వర్యులు సర్వే సత్యనారాయణ పాల్గొన్నారు మానవతా ఆసరా ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సహకారంతో 100 మంది దివ్యాంగులకు దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది. అంతకు ముందు సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఎల్లావేళల అండగా ఉంటుంది గతంలో లక్ష మందికి ఇండ్లు మరియు ఇండ్ల స్థలాలు ఇప్పించాను ఇప్పుడు దివ్యాంగులకు ఇండ్లు పెన్షన్స్ వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మానవతా అసరా ట్రస్ట్ డైరెక్టర్ సిలుముల క్రిష్ణ మాట్లాడుతూ పేదల కోసం దివ్యాంగుల కోసం వృద్ధుల కోసం





అండగా ఉంటుందని తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రతి ఒక్కరు ముందుకు వచ్చినందుకు వాళ్ళ సహాయక సహకారాలు అందించినందుకు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా ఆసరా ట్రస్ట్ కార్యదర్శి ఎం. దుర్గేష్ సహాయక కార్యదర్శి పి. విష్ణు సభ్యులు బి. స్వామి సూరంపల్లి. అంజయ్య అంబేద్కర్ భవన్ అధ్యక్షులు పి. శ్రీనివాస్ బి ఎస్ పి పార్టీ మల్కాజిగిరి ఇంచార్జ్ గౌతమ్ రాజ్ గంధం.యల్లం రైల్వే నర్సింహా టి డి పి నాయకులు బత్తిని. నర్సింహా గౌడ్ వి ఎచ్ పి ఎస్ మహిళ అధ్యక్షురాలు ఎన్. శాంతా బాయి సీత మహాలక్ష్మి శాంతి కుమారి బి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# అందరూ దైవభక్తి తో మెలగాలి

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డి పల్లి. అంతిరింతుర శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం, ఎర్రబిక్య తండా.ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం ఆంజనేయ స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము హాజరై, ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు.అందరూ భక్తి మార్గంలో నడవాలని.కోరారు అనంతరం ఆంజనేయ స్వాములు ఇరుముడితో మద్దిమడుగు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో స్వాములు చెన్నకేశవులు, కొండల్, గణేష్ కిషన్ రమేష్ హనుమంతు, మోత్య, వినోద్, రమేష్, నంగ్రియా తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల్ పూర్వవైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన పూర్వ విద్యార్థి విద్యార్థులు ఘట్కేసర్ అభివృద్ధి ప్రదాత మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరాలను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకులు ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యేలకు బుధవారం నాడు 208 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

# దామెర కాంగ్రెస్ మాజీ గ్రామ అధ్యక్షుడు సాతూరి ప్రభాకర్ బీజేపీలో చేరిక

ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో గ్రామ రాజకీయాల్లో కీలక మలుపు తిరిగింది దామెర గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సాతూరి ప్రభాకర్ కేంద్ర అధికార పార్టీ బిజెపిలో చేరడం ద్వారా స్థానిక రాజకీయాల్లో చర్చ నియాంశంగా మారింది. బిజెపి మండల అధ్యక్షుడు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి సాతూరి ప్రభాకర్ ను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ అభివృద్ధికి బిజెపి చేస్తున్న కృషి కేంద్రం తీసుకుంటున్న ప్రజా ప్రయోజన కార్యక్రమాలు ఆకట్టుకోవడం వల్లే పార్టీలో చేరానని ప్రభాకర్ ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపడేందుకు సాతూరి ప్రభాకర్ చేరిక కీలకంగా మారుతుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. దామెర గ్రామంలో బిజెపి శక్తి విస్తరణకు ఇది పెద్ద సంఘటనగా నాయకులు భావిస్తున్నారు. ఈ కార్య క్రమంలో దామెర శక్తి కేంద్ర ఇన్చార్జి ఠాకూర్ శ్యామ్ సింగ్, మాజీ సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షుడు అంబీర్ శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.





## 53 లక్షల పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్

**మున్సిపల్ కమిషనర్ స్పందన**

**మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**





జగిత్యాల పట్టణంలో 12,28,29,30 వార్డులలో 53 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు,డ్రైనేజీ, బీటీ రోడ్డు పనులకు జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం ,మున్సిపల్ కమిషనర్ స్పందన,డిఈఆనంద్,బాలేశంకర్, వార్డు మాజీ కౌన్సిలర్ లు పంబల రాము, మేకపద్మావతి పవన్,మ్యకల పవన్, దుమాల రాజ్ కుమార్, పెద్దింటి రాజు,ఏ ఈ అనిల్, లక్ష్మీ,టీపీబో శ్రీకర్, మాజీ కౌన్సిలర్ లు,వార్డునాయకులు,మహిళలు,యువకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.